Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 315 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 18 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రతిష్ఠాత్మక అవార్డు..



**ఆంధ్రప్రదేశ్:** టీడీపీ యువనేత, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఎకనామిక్ ఫోరం యంగ్ గ్లోబల్ లీడర్స్ అవార్డుకు ఎంపికయ్యారు. 50 దేశాల నుంచి 116 మందిని ఎంపిక చేయగా,.. భారత్ నుంచి ఆయనతో పాటు మరో ఆరుగురికి ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా అభినందించారు.

టీడీపీ యువ నేత, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపికయ్యారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం 50 దేశాలకు చెందిన 116 మందిని యంగ్ గ్లోబల్ లీడర్స్ అవార్డులకు ఎంపిక చేసింది. ఈ అవార్డుకు భారత యువ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సైతం ఎంపికయ్యారు. 40 ఏళ్ల లోపు వయస్సు ఉండి.. వివిధ రంగాల్లో తమదైన ముద్ర వేసిన యువకులకు ఈ అవార్డు ఇస్తారు. ప్రపంచ అభివృద్ధికి కృషి చేసినందుకు వారిని గౌరవిస్తారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు ఇండియా నుంచి మరో ఆరుగురు కూడా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అనేది 1971లో జర్మన్ ఇంజనీర్ క్లాస్ స్వాబ్ స్థాపించిన ఒక అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ. ఇది స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉంది. ప్రతి ఏడాది ఈ సంస్థ అవార్డులను ప్రధానం చేస్తుంది. యంగ్ గ్లోబల్ లీడర్స్ జాబితాలో చోటు సంపాదిం చిన ఇండియాకు చెందిన ఏడుగురు వీరే..

1. కింజరాపు రామ్మోహన్ నాయుడు: భారత పౌర విమానయాన మంత్రిత్వ శాఖలో పౌర విమానయాన మంత్రి
2. నిపున్ మల్హోత్రా: నిప్మాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు
3. మానసి సుబ్రమణ్యం: పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియాలో చీఫ్ ఎడిటర్, వైస్ ప్రెసిడెంట్
4. అలోక్ మెడికేపుర అనిల్: నెక్ట్స్ బిగ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్
5. అనురాగ్ మాలూ: పర్వతారోహకుడు, వ్యవస్థాపకుడు. ఓరోఫైల్ వెంచర్స్‌లో కీనోట్ స్పీకర్
6. నటరాజన్ శంకర్: బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్‌లో మేనేజింగ్ డైరెక్టర్, భాగస్వామి 7. రితేష్ అగర్వాల్: హెూటల్స్ అండ్ హెూమ్స్ వ్యవస్థాపకుడు, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

### సీఎం చంద్రబాబు ప్రశంసలు..

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు అవార్డు రావటం పట్ల, టీటీడీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రామ్మోహన్ నాయుడుకు ప్రతిష్టాత్మక గుర్తింపు రావటం దేశానికి, తెలుగు సమాజానికి గర్వకారణమని కొనియాడారు. ప్రజా సేవ పట్ల రామ్మోహన్ చూపిస్తున్న అంకితభావం మన దేశ యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. ఏపీ, ఇండియా పురోగతి కోసం రామ్మోహన్ చేస్తున్న కృషి అమోఘమని.. మరిన్ని విజయాలు సాధించాలని ట్వీట్ చేసారు.

## భూమనను ఎందుకు అడ్డుకోవాల్సి వచ్చింది?



తిరుపతి: టిడిపి నేతల సవాల్‌కు వైసిపి నేత, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సిద్ధమయ్యారని మాజీ మంత్రి రోజా తెలిపారు. గోవుల మృతిపై వివరించేందుకు భూమన కరుణాకర్ రెడ్డి టిటిడి గోశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రోజా మీడియాతో మాట్లాడారు. గోశాల వద్దకు వైసిపి నేతలను అనుమతించే ధైర్యం టిడిపికి ఉందా? అని ప్రశ్నించారు. సవాల్ చేసిన వాళ్లే అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని చురకలంటించారు. కూటమి ప్రభుత్వంలో తిరుమల ప్రతిష్ట రోజు రోజుకు దెబ్బతింటోందని దుయ్యబట్టారు. సనాతన ధర్మం అంటే ఇదేనా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని రోజా నిలదీశారు. గోవుల మృతిపై కమిటీ- వేసి... తప్పు చేసిన వాళ్లను శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులను టిడిపి కార్యకర్తలాగా వాడుకొని తప్పుడు కేసులు పెడుతాం, జైల్లో పెడుతాం అంటే ఊరుకోమని హెచ్చరించారు. వైకుంఠ ఏకాదశి క్యూలైన్ లో తొక్కిసలాట జరగడంతో భక్తులు చనిపోయారని, ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకున్నారా? సిఎం చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు. తప్పు చేసిన వాళ్లని శిక్షించాలని కానీ ప్రశ్నించిన వారిని శిక్షిస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.




2 లో

### బోరుగడ్డ అనిల్‌కు ఏపీ హైకోర్టు గట్టి షాక్

వైద్య సర్టిఫికెట్ నకిలీదని గుర్తింపు

డాక్టర్ వాంజ్ఞూలంనమోదు



2 లో

### ఎస్సీ వర్గీకరణపై ఎపి ప్రభుత్వం ఆర్డినెన్స్ సిఎస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ

## ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రాబోతున్న ప్రధాని నరేంద్ర మోదీ.. ఫుల్ షెడ్యూల్ ఇదే



**ఆంధ్రప్రదేశ్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నాక, అమరావతిలో సాయంత్రం 4 గంటలకు పనులను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు, దీనికి ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరవుతారు. అమరావతి సచివాలయం వెనుక సభా వేదికను ఎంపిక చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రాబోతున్నారు.. ఈ మేరకు పీఎంవో షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ప్రధాని ఏపీ పర్యటనలో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. నరేంద్ర మోదీ మే 2న ఢిల్లీ నుంచి బయల్దేరి గన్నవరం విమానాశ్రాయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయల్దేరి అమరావతికి చేరుకుని.. సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రారంభించనున్నారు. ప్రధాని మోదీ హాజరయ్యే కార్యక్రమంలో భాగంగా భారీ బహిరంగ సభను ప్లాన్ చేసింది ప్రభుత్వం.

ప్రధాని మోదీ హాజరయ్యే అమరావతి పనుల శంకుస్థాపన కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం.. అమరావతి సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఇప్పటికే ఎంపిక చేసింది. అక్కడి నుంచే పనులు పునః ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి, బహిరంగ సభకు ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని కూడా నియమించగా.. ఎస్పీజీ బృందం భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. మరోవైపు అమరావతి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పర్యటనకు సంబంధించి నోడల్ అధికారిగా వీరపాం ద్యన్ ఉన్నారు.. ఈ మేరకు సీఎస్ విజయానంద్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, ప్రముఖులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రోడ్లను గుర్తించారు. ఆయా రోడ్లపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో నిర్మాణాలను ప్రారంభించాలని నిర్ణయించింది.. ఈ మేరకు ఇప్పటికే కొన్ని టెండర్లను కూడా ఖరారు చేశారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పనుల్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తే బావుటుందని ఆలోచించారు. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు అమరావతి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవ్వాలని ప్రధానిని కోరారు.. మోదీ సానుకూలంగా స్పందించడంతో షెడ్యూల్ ఖరారైంది.

## 18కేజీల బంగారు ఆభరణాలు పట్టివేత




**కడప:** జిల్లాలోని ప్రొద్దుటూరులో భారీగా బంగారం పట్టుబడింది. కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో భారీగా బంగారం పట్టుబడింది. 18 కిలోల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆభరణాల విలువ దాదాపు రూ.15 కోట్లకుపైగా ఉంటుందని పోలీసుల అంచనా. వివరాల్లోకి వెళ్తే.. ప్రొద్దుటూరు రామేశ్వరం బైపాస్ రోడ్డులో గురువారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ప్రొద్దుటూరు నుంచి తాడిపత్రి వైపునకు వెళ్తున్న కారును తనిఖీ చేయగా.. అందులో బంగారు అభరణాలను పోలీసులు గుర్తించారు. ఆభరణాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఆదాయపన్ను శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో వాటి విలువను లెక్కించారు. అవన్నీ హైదరాబాద్‌లోని ఓ బంగారం దుకాణానికి చెందినవిగా గుర్తించారు. బంగారు ఆభరణాలతో పాటు లభించిన బిల్లులపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## పాస్టర్లకు గుడ్‌ఫ్రైడే శుభవార్త

### గౌరవ వేతనం కోసం 30 కోట్లు విడుదల

అమరావతి: గుడ్‌ఫ్రైడే ముందు రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాస్టర్లకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. నెలకు రూ.5వేలు చొప్పున గౌరవ వేతనం విడుదలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాస్టర్లకు గౌరవవేతనం ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,427 మంది పాస్టర్లకు 2024 మే నుంచి నవంబర్ వరకు 7 నెలల కాలానికి రూ.30 కోట్లు విడుదల చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం హామీని అమలు చేసింది. అందులో భాగంగానే పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు గురువారం నిర్ణయించారు. ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్‌కు రూ. 35, 000 చొప్పున లబ్ది చేకూరనుంది. ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పలు హామీలను అమలు చేసింది. మరికొన్ని హామీలు అమలు చేయాల్సి ఉంది.



## 250 కోట్లతో రెండు లైన్లుగా..



**ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనకాపల్లి-అచ్యుతా పురం రోడ్డు విస్తరణ చేపట్టింది. మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 13.8 కిలోమీటర్ల మేర రోడ్డును 100 అడుగులకు విస్తరించేందుకు రూ.250 కోట్లు కేటాయించారు. అయితే, భూములు కోల్పోతున్న 1,200 మంది నష్టపరిహారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాభిప్రాయం మేరకే పనులు చేపడతామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణంపై ఫోకస్ పెట్టింది.. కొన్ని హైవేలను కేంద్రం సహకారంతో.. మరికొన్ని రోడ్లను పీపీపీ విధానంలో విస్తరిస్తోంది. 2024 ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్ర చేసిన నారా లోకేష్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణకు హామీ ఇచ్చారు.. ఇటీవల ఆ హామీని నెరవేర్చారు. ఈ మేరకు గత నెల 31న మంత్రి లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. 13.8 కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డును 100 అడుగుల మేర విస్తరించడానికి రూ.250 కోట్లు అవుతుందని అంచనా వ్యయం నిర్ణయించారు. విశాఖ మీదుగా గ్రీన్‌ఫీల్డ్ వే వివరాలివే. అనకాపల్లి నుంచి మునగపాక మీదుగా అచ్యుతాపురం వరకు 13.75 కిలోమీటర్ల మేరరోడ్డు ఉంది. ప్రస్తుతం ఈ రోడ్డు 30-35 అడుగుల వెడల్పుతో ఉంది.. దానిని 100 మీటర్లకు విస్తరిస్తున్నారు. అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో రావడం వల్ల పరిశ్రమలు, కంపెనీలు పెరిగాయి. అలాగే రాంబిల్లిలో నేవల్ బేస్ కూడా వస్తోంది. అచ్యుతాపురం మండలంలో దాదాపు రెండు వేల ఎకరాల్లో 'బార్క్' నిర్మాణం జరుగుతోంది. దీనితో ఈ రోడ్డులో వాహనాల రద్దీ బాగా పెరిగింది. ప్రస్తుతం ఉన్న రోడ్డు సింగిల్ లేన్ కావడంతో వాహనాలు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తోంది. అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వెళ్లడానికి గంట సమయం పడుతోంది. అందుకే ఈ రోడ్డును విస్తరిస్తున్నారు. విశాఖ మీదుగా మరో హైవే.

ఈ రోడ్డు ఇటీవల టెండర్ల ప్రక్రియ పూర్తయింది.. పనుల్ని అధికారులు ప్రారంభించారు.. అయితే అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనులకు చిన్న, చిన్న సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ విస్తరణలో అనకాపల్లి, మునగపాక, అచ్యుతాపురం మండలాల్లో స్థలాలు, ఇళ్లు, భూములు కోల్పోయే వారు సుమారు 1,200 మంది ఉంటారని అధికారులు చెబుతున్నారు. నష్టపరిహారం విషయంలో నిర్వాసితులు అభ్యంతరం తెలుపుతున్నారు. ద్వారా ఇచ్చే బాండ్లను వారు వద్దంటున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారమే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

భూ సేకరణ చట్టం ప్రకారం తమకు నష్టపరిహారాన్ని చెక్కుల రూపంలో ఇవ్వాలని కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువకు నాలుగు రెట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు రెట్లు పరిహారం ఇవ్వాలంటున్నారు. ఇప్పటికే వారంతా మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం కూడా అందజేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్.. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజాభిప్రాయం మేరకే రోడ్డు విస్తరణ పనులు చేపడతామని చెప్షపరు. ఇప్పుడు అధికారులు నిర్వహిస్తున్న సమావేశాల్లో నిర్వాసితులు ఈ విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రజాభిప్రాయం మేరకే నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం విజ్ఞాపనలను స్వీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చెబుతున్నారు. మరి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చూడాలి.

# బోరుగడ్డ అనిల్‌కు ఏపీ హైకోర్టు గట్టి షాక్

అమరావతి:నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైసీపీ కార్యకర్త, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌కు ఏపీ హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. అతడి తల్లి అనారోగ్యంతో ఉన్నట్లు ఇచ్చిన సర్టిఫికేట్‌పై రాత, సంతకం తనది కాదని లలితా సూపర్ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవ శర్మ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే పోలీసులకు వైద్యుడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బోరుగడ్డ అనిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ రాఘవశర్మ వాంగ్మూలాన్ని ఓ జ్యుడిషియల్ ఫస్ట్ క్లస్ మేజిస్ట్రేట్‌తో రికార్డు చేయించి తమకు పంపాలని గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఏపీ హైకోర్టు గురువారం ఆదేశించింది. అయితే ఇప్పటికే రికార్డు చేసి కోర్టు ముందుకు తెచ్చిన వైద్యుడి వాంగ్మూలం రికార్డును గుంటూరు జిల్లా ప్రదాన న్యాయమూర్తికి పంపాలని రిజిస్ట్రీని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఇక పిటిషనర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ నిర్ణయాన్ని వెల్లడించాలని బోరుగడ్డ అనిల్ తరుపు న్యాయవాది హైకోర్టును అభ్యర్థించారు. అయితే ఈ అభ్యర్దనను హైకోర్టు నిర్దంద్వంగా తొసిపుచ్చింది. ఈ నకిలీ సర్టిఫికేట్ వ్యవహారంలో నిజానిజాలు తేలిన తర్వాతే బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపడతామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఆ క్రమంలో ఈ కేసు విచారణను రెండు వారాల పాటు– వాయిదా వేస్తున్నట్లు– న్యాయమూర్తి ప్రకటించారు. ఇక బోరుగడ్డ అనిల్.. తన తల్లి గుండె సంబందిత వ్యాధితో బాధపడుతూ చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారంటూ గతంలో హైకోర్టుకు వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో బెయిల్ కోసం నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొడిగించుకున్నట్లు– బోరుగడ్డ అనిల్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో తాను ఎలాంటి సర్టిఫికేట్ ఇవ్వలేదని లలితా సూపర్ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవశర్మ వెల్లడించారు. ఇక బోరుగడ్డ అనిల్‌పై కోర్టు దిక్కార చర్యలు ప్రారంభించాలంటూ అనుబంధ పిటిషన్‌ను ఏపీ హైకోర్టులో పోలీసులు తాజాగా దాఖలు చేశారు.

# పోక్సో కేసుల్లో 20శాతంమంది మైనర్లే

విశాఖపట్టణం: ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని.. ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటు–న్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటు–న్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టు–గా' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలి. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు– చేసుకోవాలి. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలి. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుంది. యువత.. జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దని అనిత సూచించారు.

# ఎస్సీ వర్గీకరణపై ఎపి ప్రభుత్వం ఆర్డినెన్స్

అమరావతి: చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు– ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ– అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ పక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# ముందే వస్తానని...డుమ్మా కొట్టిన విజయసాయి

విజయవాడ: వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతున్నట్లు– సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికారులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబంధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని నిర్ధారణ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన సిట్.. పలు ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని నిర్ధారించారు. అయితే ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీ–సులు జారీ చేసింది. అయితే మూడు సార్లు కూడా విచారణకు డుమ్మా కొట్టారు. అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్ఆఫ్ చేసిన పరిస్థితి. ఆయన కుటు–ంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి
నోటీ–సులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయితే మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. మిథున్ రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డిని విచారించాలని భావించిన సిట్.. విచారణకు రావాల్సిందిగా సాయిరెడ్డికి నోటీ–సులు ఇచ్చారు. గతంలో కాకినాడ పోర్ట్ వ్యవహారానికి సంబంధించి సీఐడీ విచారణకు హాజరైన సమయంలో మొత్తం మద్యం కుంభకోణంపై మీడియా అడిగిన ప్రశ్నకు సాయిరెడ్డి సంచలనంగా వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని, దానికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు తాను అందిస్తానని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో సాయిరెడ్డికి నోటీ–సులు ఇచ్చిన సిట్ అధికారులు.. విచారణకు వచ్చి తన వద్ద ఉన్న వివరాలు ఇవ్వాల్సిందిగా కోరారు. కొన్ని కారణాల వల్ల ముందు రోజే వస్తారని సమాచారం పంపారు మాజీ ఎంపీ. దీంతో ఈరోజు ఉదయమే విజయవాడ సీపీ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయంలో సిట్ బృందం చేరుకుంది. సీపీ కార్యాలయం బయట కూడా భారీ భద్రతను ఏర్పాటు– చేశారు. అయితే మధ్యాహ్నం 12 అయినప్పటికీ సాయిరెడ్డి విచారణకు రాలేదు. కొన్ని కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, మళ్లీ ఎప్పుడు వచ్చేది సమాచారం అందిస్తానని సిట్ అధికారులకు కబురు పంపారు. విజయసాయిరెడ్డి వ్యవహారంతో సిట్ అధికారులు అవా–క్కై–÷–కన పరిస్థితి. ముందు రోజే వస్తానని స్వయంగా సమాచారం ఇచ్చి.. మధ్యాహ్నం వరకు కూడా ఎదురు చూసేలా చేసి మరి ఇప్పుడు మళ్లీ రాలేకపోతున్నట్లు– సమాచారం పంపడంపై పోలీసులు ఆరా తీస్తున్న పరిస్థితి

# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే
గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళిసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.
కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు.

# రెండు రకాల గుర్రాలు..

## గుజరాత్‌లో కాంగ్రెస్ వ్యూహంపై రాహుల్



మోడాసా: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్రంలో వాళ్లను (బీజేపీ) ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో రెండ్రోజుల పర్యటనకు బుధవారంనాడిక్కడ వచ్చిన రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్నారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు.

**రెండు రకాల గుర్రాలు**

పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు. "ఈ రెండు రకాల గుర్రాలను సెపరేట్ చేయాలి. జిల్లాలను స్థానికంగానే నడపడం వల్ల అభ్యర్థులకు, ఆర్గనైజేషన్‌కు మధ్య పటిష్ట బంధం ఉంటుందనే నిశ్చితాభిప్రాయానికి పార్టీ వచ్చింది" అని ఆయన వివరించారు.

నాయకులు తన దృష్టికి తెచ్చిన విషయాలను రాహుల్ మరింత వివరిస్తూ, అహ్మదాబాద్ నుంచి సీనియర్ నాయకులు వచ్చి రెండు రోజులు హంగామా చేసి వెళ్లిపోతుంటారని, వాళ్లు వెళ్లిపోగానే జనం కూడా మాయమై పోతుంటారని, దీని వల్ల బూత్‌లు కూడా గెలుచుకోలేకున్నామని కొందరు చెప్పినట్టు తెలిపారు. మరో అంతర్గత అంశాన్ని కూడా రాహుల్ ప్రస్తావించారు. చాలా మంది పార్టీ నేతలకు బీజేపీతో సంబంధాలు ఉన్నాయని తెలుస్తోందని, అలాంటి వారిని గుర్తించి పార్టీకి దూరంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# వాణిజ్య యుద్ధానికి భయపడేదే లేదు: చైనా



ప్రతీకార సుంకాల విధింపుతో అమెరికా, చైనాలు దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో చైనా మరోసారి స్పందించింది. అమెరికా వాణిజ్య యుద్ధానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ట్రంప్ యంత్రాంగంతో సంప్రదింపులకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంది. చర్చలకు సంబంధించి బంతి చైనా చేతిలోనే ఉందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్న నేపథ్యంలో డ్రాగన్ ఇలా స్పందించింది.

"చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికా అనుకుంటే.. తమపై చేస్తున్న ఒత్తిడిని వెంటనే ఆపాలి. బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ చేయడం మానేయాలి. గౌరవం, సమానత్వం, పరస్పర ప్రయోజనాల ఆధారంగా చైనాతో చర్చలు జరపాలి" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. "వాణిజ్య యుద్ధాన్ని మొదలుపెట్టింది అమెరికానే. ఈ విషయంలో మా వైఖరి స్పష్టంగా ఉంది. సుంకాల యుద్ధం లేదా వాణిజ్య యుద్ధంలో విజేతలు ఎవరూ ఉండరు. ఈ వాణిజ్య యుద్ధాన్ని మేము కోరుకోవడం లేదు. అదే సమయంలో ఈ పోరాటానికి భయపడే ప్రసక్తే లేదు' అని అన్నారు.

# భారత్‌కు రానున్న జేడీ వాన్స్



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్‌లను సందర్శించనున్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే.

ఇటలీ, భారత్ పర్యటనల్లో భాగంగా ఆయా దేశాల నేతలతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జేడీ వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటుంబం దిల్లీ, జైపుర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆయా చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననుంది. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ భేటీ కానున్నారు. భారత్– అమెరికా వాణిజ్య చర్చల వేళ ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

**అమెరికా సెకండ్ లేడీగా తెలుగమ్మాయి..**

**ఉషా వాన్స్‌ది ఆంధ్రానే!**

ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.

# కెనడా, అమెరికా,యూకేకు తగ్గిన భారతీయ విద్యార్థులు



ఐదేళ్లలో తొలిసారిగా విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్యలో తగ్గుముఖం కనిపించింది. ముఖ్యంగా వారు ప్రధానంగా వెళ్లే కెనడా, అమెరికా, యూకేల్లో వీసా తిరస్కరణలు కూడా కారణం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. 2024లో ఈ మూడు దేశాల నుంచి భారతీయ విద్యార్థులకు లభించే స్టూడెంట్ వీసాల్లో 25శాతం తగ్గుముఖం పట్టాయి.

**ఏ దేశానికి ఎంత..?**

కెనడాకు వెళ్లేవారి సంఖ్యలో 32శాతం తగ్గింది. ఇది 2.78లక్షల నుంచి 1.89 లక్షలకు చేరుకొంది. ఈ విషయాన్ని ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షిప్ కెనడా సంస్థ వెల్లడించింది.

అమెరికాకు వెళ్లే వారి సంఖ్య 34 శాతం పడిపోయింది. దీంతో 2024లో అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఎఫ్1 వీసాల్లో 1,31,000 నుంచి 86,000కు తగ్గుదల నమోదైంది.

యూకేకు వెళ్లే వారి సంఖ్యలో 26శాతం తగ్గుదల కనిపించింది. అంతకు ముందు ఏడాది 1,20,000 విద్యార్థి వీసాలు ఉండగా.. తాజాగా యూకే హోమ్ ఆఫీస్ లెక్కల ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో 88,732కు తగ్గాయి.

**కారణాలేంటీ..?**

ముఖ్యంగా కెనడా, యూకే దేశాలు విద్యార్థి వీసాలపై పరిమితులు విధించడం ఈ పరిస్థితికి కారణంగా నిలిచాయి. కెనడా – భారత్ మధ్య ఉద్రిక్తతలు నెలకొనడం కూడా ఈ పరిస్థితి తోడైంది. ముఖ్యంగా ఆ దేశంలో భారతీయ విద్యార్థులపై పలు ఆంక్షలు విధించింది. స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్ ప్రోగ్రామ్‌ను వేగవంతం చేసింది. దీంతోపాటు తమ దేశంలో తాత్కాలికంగా నివశించే విదేశీయు సంఖ్యను 2026 నాటికి 5 శాతానికి తగ్గించాలన్న నిర్ణయం ప్రభావం కూడా ఉంది. విదేశీ విద్యార్థుల సంఖ్య భారీగా ఉండటంతో గృహ, ఆరోగ్య, ఇతర ప్రజాసేవలకు భారంగా మారుతోందన్న సాకును కెనడా చెబుతోంది. భారతీయ విద్యార్థులకు కేటాయించే స్టడీ పర్మిట్లను 32శాతం తగ్గించింది. అదే సమయంలో చైనీయులకు కేవలం 3శాతం కుదించింది.

ఇక యూకే కూడా విదేశీ విద్యార్థులు వారిపై ఆధారపడిన వారిని తీసుకురాకుండా నిబంధనలు విధించింది. ఈ కారణంతో

ఆ దేశానికి వీసాకు దరఖాస్తు చేసేవారి సంఖ్య తగ్గింది. వాస్తవానికి కొవిడ్ తర్వాత 2023

నుంచే భారతీయులకు విద్యార్థి వీసాలు ఇవ్వడం తగ్గించింది. ఆ ఏడాది 13 శాతం తగ్గుదల కనిపించింది. ఇక 2024లో అది 26శాతానికి పరిమితమైంది.

గత పదేళ్లలో ఈ మూడు దేశాల్లో భారతీయ విద్యార్థులు సంఖ్య అత్యంత వేగంగా పెరిగింది. ఒక దశలో చైనా విద్యార్థులను వీరు దాటేశారు. 2015 నుంచి 23 మధ్య కెనడా వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య 31,920 నుంచి 2,78,160కు చేరుకొంది.



# పాపాలు కడిగేసుకునేందుకే మాపై బురద

దిల్లీ: కేంద్రంలోని భాజపా సర్కారు తమ సొంత పాపాలను కడిగేసుకునేందుకు కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుని బురద జల్లుతోందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ బెదిరింపులకు తమ పార్టీ ఏమాత్రం భయపడిపోయేది లేదని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు గళం వినిపిస్తూనే ఉంటామని స్పష్టంచేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అభియోగపత్రం నమోదు చేయడం మీద సామాజిక మాధ్యమ వేదికగా బుధవారం ఖర్గే మండిపడ్డారు. మోదీ సర్కారు తన పాపాలను కప్పిపుచ్చుకోవడానికే, నేషనల్ హెరాల్డ్ కేసును తెరపైకి తెస్తోందని విమర్శించారు. "మోదీ సర్కారుకు ఓ స్పష్టమైన దార్శనికత లేదు. దేశ సమస్యలకు పరిష్కారాలను చూపించలేని పరిస్థితుల్లో అది ఉంది. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది. అన్నివర్గాల్లో నైరాశ్యం అలముకుంది. అందుకే ప్రజల దృష్టిని మళ్లించే కుతంత్రాలను ప్రభుత్వం రూపొందిస్తోంది. వాణిజ్యలోటు మూడేళ్లలో ఎన్నడూ లేనంత ఎక్కువగా ఉంది. టారిఫ్ యుద్ధంపై స్పష్టత కొరవడింది. ఊకదంపుడు మాటలు, నిష్ఫల పర్యటనలే మిగిలాయి. పెట్రోలు, డీజిల్‌పై పన్నులు, సుంకాల రూపేణా మోదీ సర్కారు రూ.39 లక్షల కోట్లు పిండుకుంది" అని ఖర్గే విమర్శించారు.

సోనియా, రాహుల్‌లపై ఈడీ ఛార్జిషీటును నిరసిస్తూ పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు దిల్లీలోని అక్బర్‌రోడ్‌లో ఉన్న ఏఐసీసీ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. వివిధ రాష్ట్ర రాజధానుల్లో ఈడీ కార్యాలయాల ఎదుట పార్టీ శ్రేణులు నిరసనలు చేపట్టాయి.

# తదుపరి సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈమేరకు ప్రస్తుత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కేంద్ర న్యాయశాఖకు సిఫార్సు చేశారు. జస్టిస్ ఖన్నా పదవీకాలం మే 13న ముగియనుంది. మరుసటి రోజు నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మహారాష్ట్రలోని అమరావతిలో 1960 నవంబర్ 24న భూషణ్ రామకృష్ణ గవాయ్ జన్మించారు. 1985లో బార్‌లో చేరిన జస్టిస్ గవాయ్.. 1987 నుంచి 1990 వరకు బాంబే హైకోర్టులో ప్రాక్టీసు చేశారు. ఆ తర్వాత నాగ్‌పూర్ బెంచ్‌లోనే ప్రధానంగా తన ప్రాక్టీస్ కొనసాగించారు. 1992 నుంచి 1993 వరకు అక్కడే అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. అనంతరం నవంబర్ 12, 2005లో బాంబే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. మే 24, 2019న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ గవాయ్.. ఈ ఏడాది నవంబర్ 23 వరకు సీజేఐగా సేవలందించనున్నారు.




## గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థల ప్రతినిధులు, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియా మరియు సభ్యులు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్17:**

తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరం నందు గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థల ప్రతినిధులు, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియా మరియు సభ్యులు డా. మనోజ్ పాండా, రిత్విక్ పాండే, అన్నే జార్జ్ మ్యాథ్యూ, కేకే మిశ్రా, అభయ్ మీనన్, ఆదిత్య పంత్, అమృత తదితర సభ్యులు పాల్గొన్న ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, అడిషనల్ సెక్రటరీ ఫైనాన్స్ జె. నివాస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శశిభూషన్ కుమార్, డైరెక్టర్ పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కృష్ణతేజ, ప్రిన్సిపాల్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సురేష్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జెసి శుభం బన్సల్ తదితరులురాష్ట్రంలోని పలు ప్రాంతాల గ్రామీణ స్థానిక సంస్థల నుండి సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ లు పాల్గొనగా అర్బన్ లోకల్ బాడీస్ ప్రతినిధులు మునిసిపల్ మేయర్, చైర్మన్ లు పాల్గొన్నారు.ప్రస్తుతం అమలవుతున్న వ్యవస్థపై వివరిస్తూ గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు కేంద్రం నుండి నిధుల విడుదల, ఆపన్న హస్తం కొరకు, పట్టణ స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థ తదితర ముఖ్యమైన అంశాలపై కేంద్రం నుండి నిధుల విడుదల కోసం, ఆర్థిక సాయం కొరకు కమిషన్ దృష్టికి గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తీసుకెళ్ళారు.

## హిందూ స్మశాన వాటికలో నీటి వసతి ఏర్పాటుకు ముందుకు వచ్చిన మెకానిక్ కురుబ బీరప్ప.....

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఏప్రిల్ 17 గురువారం పట్టణంలోని 22 కులాలకు సంబంధించి ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియల నిమిత్తం స్మశానానికి వచ్చే జన సమూహానికి అక్కడ తగిన నీటి వనరులను అందుబాటులో ఉంచే నిమిత్తం గోనెగండ్ల మండలం నెరడుప్పుల గ్రామానికి చెందిన కురుబ బజారి గారి కుమారుడు మరియు ఎమ్మిగనూర్ పట్టణ కురబ సంఘం నాయకుడైన మెకానిక్ బీరప్ప స్వచ్ఛందంగా నీటి వనరులను అందుబాటులో ఉంచడానికి అయ్యే మొత్తం ఖర్చులు ఇవ్వడానికి ముందుకు వచ్చి హిందూ రుద్ర స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులైన %దీూ% నారాయణ,బుడగ జంగాల పెద్దయ్య, పుండుకూర రంగన్న,జగ్గాపురం ఉరుకుందు, కుమ్మరి వెంకటేష్ లకు అడ్వాన్స్ మొత్తంగా 50000/- వేల రూపాయలను ఈరోజునే అందజేసారు. ఈ సందర్భంగా బీరప్ప మాట్లాడుతూ.. గతించిన మా పెద్దల జ్ఞాపకార్థంగానే నేను ఈ పనులు చేయడానికి ముందుకు రావడం జరిగిందని తెలియజేస్తూ...ప్రస్తుత వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా నీటి వనరులను మన జన సమూహానికి అందుబాటులోకి తేవాలని స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులను మెకానిక్ బీరప్ప కోరడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ రుద్ర స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులు మెకానిక్ కురుబ బీరప్ప గారిని అభినందించడం జరిగింది. బీరప్పను ఆదర్శంగా తీసుకొని ఇంకొందరు దాతలు కూడా ముందుకు వచ్చి స్మశాన వాటిక అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు... ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డే వీరేష్, నాగరాజు, యాపిలయ్య తదితరులు పాల్గొన్నారు

## గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించుకుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.

కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు.

రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది.

# మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి...

**కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభ**

**పీ డీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు**




మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ నాయుడు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పట్టణంలో కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాత ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సాధారణ విద్యార్థిగా వచ్చి, అక్కడ జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురునిలిచి విద్యార్థులందరికీ అండగా నిలిచిన జార్జిరెడ్డి నేటి విద్యార్థిలోకానికి దిక్సూచి అని అన్నారు. విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గళం ఎత్తి, వారితో మమేకమై ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై, విద్యార్థులపై చేస్తున్న మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని, జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాడో వారే నేడు పాలకులుగా మారి దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలోని విద్యారంగాన్ని విధ్వంసం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకొచ్చారనీ, దేశంలో మోడీషా సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తకే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీలు ఇచ్చి నేడు హామీల అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. యువ గళం పాదయాత్రలో పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తా అని చెప్పి నేడు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3600 కోట్ల ఫీజులు బకాయిలను విడుదల చేయాలి. తల్లికి వందనం పథకం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి, నాయకులు హాఫిజ్, సూరి,రఘు,గోపాల్, అంజి,వెంకటేష్,లాజారస్ తదితరులు పాల్గొన్నారు.

# పకృతిలో పండించిన కూరగాయలు

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



ఏప్రిల్ 17వ తేదీనఆత్మకూరు మండలం శ్రీపతిరావుపేట గ్రామంలో ఈరోజు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పిఎండిఎస్ నవధాన్యాల సాగులో పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు తయారు చేయడం జరిగింది ఇందులో త్రణ ధాన్యాలు పప్పు దినుసులు చిరుధాన్యాలు పచ్చిరొట్ట ఎరువులు ఆకుకూరలు కూరగాయలు తీగ జాతి రకాలు 30 రకాల విత్తనాలను అన్నిటిని కలిపి ఒక ఎకరానికి 8 కేజీల నవధాన్యాల కిట్లను తయారు చేయడం జరిగింది కిట్టు ధర 800/- రు ప్రతి ఒక్క రైతు తమ యొక్క పొలాలలో నవధాన్యాలు సాగు చేసుకోవాలని మరియు పచ్చి రొట్టె ఎరువులను వేసుకొని భూసారాన్ని పెంచుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది ఈ నవధాన్యల వల్ల భూమిలో కావలసినటువంటి సూక్ష్మజీవులకు వేరు వ్యవస్థ ద్వారా ఆహారాన్ని అందించడం అలాగే 30 రకాల వేరే వ్యవస్థ నుండి భూమికి పోషకాలు ఖనిజ లవణాలను అందించడం ప్రధాన పంటకు రోగ నిరోధక శక్తిని అందించడంలో భూతాపాన్ని కురికాకుండా చేయడంలోనూ మరియు భూమిలో ఉండే కర్బన్ శాతాన్ని గాలిలో ఆవిరి కాకుండా ఉండేలా ఈ నవధాన్యాల పంటలు రైతుకు మరియు భూమికి ఉ ప యో గ ప డ తా య ని నాగరాజు,మహేబుబ్ బాష,సయ్యద్ బాష తేలిపారు,విఏఏ మూర్తుజా వలి,సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులకు మరియు మహిళా సంఘం సభ్యులకు నవధాన్యాల కిట్లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్ఎఫ్ఏ నాగరాజు,ట్రైనర్ మహేబుబ్ బాష,మోడల్ ట్రైనిస్ సయ్యద్ భాష ఇన్చార్జి శశికళ డిజిటల్ ఇంటర్న్ అనీష్ భాష ఐసిఆర్పి వరలక్ష్మి వెలుగు సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు రైతులు హాజరు కావడం జరిగింది

# టిటిడి సేవలను అభినందించి పలు సూచనలు చేసిన ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్17:**



శ్రీవారి భక్తులకు టిటిడి అందిస్తున్న సేవలపై ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సంతృప్తిని వ్యక్తం చేసింది. గతంలో భక్తులకు అందిస్తున్న సేవలకు, ప్రస్తుతం అందిస్తున్న సేవలలో చాలా మార్పు కనిపిస్తోందని ఏపీ శాసనసభ అంచనాల కమిటీ చైర్మెన్ శ్రీ వేగుల్ల జోగేశ్వర రావు వెల్లడించారు. శ్రీవారి భక్తుల సేవ నిరంతరం సేవ అని, శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా అందిస్తూ శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని సూచించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ చైర్మెన్ శ్రీ వేగుల్ల జోగేశ్వర రావు మాట్లాడుతూ, అంచనాల కమిటీ చేసిన పలు సూచనలను పరిగణలోకి తీసుకుని మరింత నాణ్యంగా సేవలు అందించాలని సూచించారు. వైద్య సేవలపై అభినందనలు : ఇటీవల తాను శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చానని, అనుకోకుండా అనారోగ్యానికి గురై తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో చేరగా వైద్య సేవలు చాలా నాణ్యతగా, సేవాతత్వంతో అందించారని ఏపీ అంచనాల కమిటీ సభ్యులు శ్రీ పెన్మత్స వరాహ వెంకట సూర్యనారాయణ రాజు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశ్విని ఆసుపత్రి సిబ్బందిని ఆయన అభినందించారు. టిటిడిలో అమలవుతున్న సేవలపై సభ్యులు సంతోషం వ్యక్తం చేయగా,

పరిశుభ్రత, పారిశుద్యం - తిరుమలలో పరిశుభ్రత, పారిశుద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సేవలు అందుతున్నాయన్నారు. వసతి గదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సభ్యులు సూచించారు. నవతరానికి శ్రీవారి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. శ్రీవారి సేవ - రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని టిటిడి ఈవో వెల్లడించారు. వివిధ విభాగాలలో నైపుణ్యం, నిపుణుల సేవలను అన్ని విభాగాలలో అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఈవో తెలిపారు.

అదే విధంగా తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడి సేవలపై ప్రకటనలు ఇవ్వాలని, టిటిడి వసతి గృహాలలో అన్ని చోట్ల శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి చిత్ర పటాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వామివారి కీర్తనలు, గోవింద నామావళిని రాత్రి 10 గం.ల వరకు వినిపించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరగా, టిటిడి ఈవో సమాధానం ఇస్తూ, ఇప్పటికే ప్రత్యేక చర్యలు చేపట్టామని, మరింత పటిష్టంగా అమలు చేస్తామని ఈవో చెప్పారు.



తిరుమలలో వసతి గదుల నిర్మాణాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానం ఇస్తూ, కాలం చెల్లిన భవనాల స్థానంలో కొత్త భవనాలు, మరమ్మత్తులు మినహా హైకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపట్టలేదని వివరించారు. వసతి గదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని ఈవో తెలిపారు. కాషన్ డిపాజిట్ ను భక్తులకు సకాలంలో చెల్లించేందుకు మరింత పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. ఒకరి పేరుతో వసతి గది తీసుకుని మరొకరు వచ్చి ఫేస్ రికగ్నిషన్ కోసం రావడం వల్ల చెల్లింపులో ఆలస్యం కావడం మినహా, కాషన్ డిపాజిట్ ను సంబంధిత వ్యక్తులకు సకాలంలో చెల్లింపు చేస్తున్నామన్నారు. వైకుంఠం -1, 2 లలో భక్తులకు అందిస్తున్న అత్యవసర వైద్య సేవలపై సభ్యులు అడిగి తెలుసుకున్నారు. శ్రీవాణి ట్రస్ట్ పై సభ్యులు అడిగిన సమాచారాన్ని సభ్యులకు ఈవో తెలియజేశారు. టిటిడి ఆధ్వర్యంలో చేస్తున్న స్వామివారి, అమ్మవారి రాతి విగ్రహాల తయారీ, పంపిణీ వివరాలను సభ్యులు అడగగా, ఈవో మాట్లాడుతూ, హిందూ ఆలయాలకు 5 అడుగుల లోపు స్వామివారు, అమ్మవారి విగ్రహాలను ఉచితంగా అందిస్తామని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారుల ప్రాంతాలలో ఉచితంగా సప్లయ్ చేస్తామని ఈవో చెప్పారు.

తిరుమలలో భక్తులకు అందిస్తున్న సేవలపై శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి ఏపీ అంచనాల కమిటీ సభ్యులకు వివరించారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఏప్రిల్ 17 గురువారం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి సూచనలతో, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివనీలకంఠ గారి ఆదేశాల మేరకు, పార్టీ పట్టణ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మిగనూరు పట్టణ కమిటీ తొలి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షులు శ్రీ కామర్తి నాగేశప్ప అధ్యక్షత వహించారు.సమావేశంలో పట్టణంలోని ముఖ్య నాయకులు, విభాగాల ఇంచార్జ్‌లు, యువజన నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ, ప్రజల్లో ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానాలను తెలియజేయడంపై విశ్లేషణాత్మకంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు శ్రీ కామర్తి నాగేశప్ప మాట్లాడుతూ "ప్రస్తుత మోదీ-బాబు కూటమి ప్రభుత్వం ప్రజలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నది. బీసీలకు న్యాయం చేయకుండా, నిరుద్యోగులకు భృతి ఇవ్వకుండా, పింఛన్ లను తగ్గించి, ప్రజల నిత్యావసరాలకు భారం మోపే విధంగా పాలన కొనసాగిస్తున్నారు," అని ఆగ్రహం వ్యక్తం చేశారు.నేతలు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి అసలైన సమాచారం అందించాలనీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న నిబద్ధత, ప్రజా సంక్షేమంపై మక్కువను తెలియజేయాలనీ పిలుపునిచ్చారు. ముఖ్యంగా బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు కార్యకర్తలు మరింత



చురుగ్గా పని చేసి, పార్టీ గెలుపుకోసం నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఎదురవుతున్న సమస్యలు, పట్టణాభివృద్ధికి అవసరమైన చర్యలు, స్థానికంగా తీసుకోవాల్సిన నిర్ణయాలపై సూచనలు, అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పార్టీ పట్ల నమ్మకం, నాయకత్వంపై విశ్వాసంతో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని నాయకత్వం పిలుపునిచ్చింది. ఈకార్యక్రమంలో జిల్లా/నియోజకవర్గ/పట్టణ కమిటీల సభ్యులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం,శిల్పా ఎస్టేట్,ఎమ్మిగనూరు.

# వికలాంగుల వృద్ధ దంపుతుల తాత్కాలిక గృహ నిర్మాణం కి ఆర్థిక సహాయం - సమతా సైనిక్ దళ్

**పేదల కష్టాలు తీర్చడం నా పూర్వజన్మ సుకృతం -రంగయ్య**

**గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించిన సమతా సైనిక్ దళ్ రంగయ్య**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఏప్రిల్ 17 గురువారం నియోజకవర్గం నందవరం మండలం హాలహర్వి గ్రామం లో దళిత కుటుంబం కి చెందిన మాల ఈరమ్మ భర్త మాల ఓబులేసు దంపతులు ఉండటానికి చోటు లేక ఎండ వానకు తడుస్తున్న వారిని చూసి పెద్దలు సర్పంచ్ అదే దళిత కాలనీ లో పాత ఇంటిని నివాసం కోసం ఏర్పాటు చేశారు అయితే వర్షానికి పూర్తిగా కారడం తో ఎప్పుడు కూలిపోతుందో అని పెద్దలు ఇంటి ని కాళీ చేయాలనీ ఏదైనా ప్రమాదం జరగచ్చు ముందుగానే కాళీ చేయించారు. ఇద్దరికీ వయసు మీద పడటం అందులో ఓబులేసు గారికి పూర్తిగా కళ్ళు పోవడం తో కుటుంబ పోషణ కష్టతరం కావడం తో చాలా రోజుల నుండి మంత్రాలయం లో దేవాలయాల దగ్గర యాచిస్తూ జీవనం గడిపేవారు కానీ ఈ మధ్య కాలంలో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి క్షిణించడం తో వారు తలదాచుకోడానికి చోటు లేక నిర్మాణం లో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో కాలం గడుపుతున్న విషయం సమతా సైనిక్ దళ్ రంగయ్య గారి ద్రుష్టి కి రావడం తో హుటాహుటిన హాలహర్వి గ్రామానికి వెళ్లి పరిస్థితి చూసి వేరే వారి కాళీ స్థలం లో తాత్కాలిక నిర్మాణానికి గ్రామ సర్పంచ్ తిమప్ప గారి సమక్షంలో వారి చేతుల మీద ఆర్థిక సహాయం అందించారు. వారి బాధ్యత ను నేను తీసుకుంటా అని వారికి భరోసా కల్పించారు. వికలాంగులైన వృద్ధులు రంగయ్య గారిని చూసి కన్నీళ్లు పెట్టిన తీరు పలువురికి కంటతడి పెటించింది. ప్రతీ కుటుంబం కి పెద్ద కొడుకుగా ఎప్పుడు అండగా ఉంటా అని రంగయ్య హామీ ఇచ్చారు. ఇలాంటి వారికి సహాయం చేయడం పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. పేదల కష్టాలు చుస్తే తట్టుకోలేను అని ఉద్వేగానికి లోనైయ్యారు. గ్రామస్తులు అందరు రంగయ్య గారి టీమ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం గ్రామ సర్పంచ్ తిమప్ప సీనియర్ నాయకులు రాజోలుప్ప రాయలసీమ అధ్యక్షులు పరమేష్ గ్రామస్తులు పెద్దలు సమతా సైనికులు పాల్గొన్నారు.

# ఆన్ కాల్ డ్రైవర్ల జీతాలు పెంచాలి.. పబ్బతి

**ఆర్టీసీ మహిళా ఉద్యోగులకు సెలవులు ఇవ్వాలి.. వై.డి.ఆర్ స్వామి**

**కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలి..**

**నైట్ అవుట్ అలవెన్స్ రూ.400 ఇవ్వాలి**

**ఆర్టీసీ డిపో ముందు ఎన్ఎంయు కార్మికుల నిరసన**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 17**

-: రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల్లో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల అక్రమ సస్పెన్షన్లు , అక్రమ రిమూవల్స్ ను వెంటనే ఆపాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్, ఆర్టీసీ డిపో సెక్రెటరీ వై డి ఆర్ స్వామి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నేషనల్ మజ్దూర్



యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక నందికొట్కూరు ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ కార్మికులు, వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/2019 యధావిధిగా అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ రూ.150 నుంచి కిలోమీటర్లు బట్టి 300 నుండి 400 వరకు పాత పద్ధతిలో ఇవ్వాలన్నారు. గ్యారేజీ కార్మికులకు పనిష్మెంట్లు తగ్గించాలన్నారు. డిపోలో సస్పెన్షన్ లు ఎత్తివేయాలి అన్నారు . నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్ లు వెంటనే కార్మికులకు ఇవ్వాలన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ గవర్నమెంట్ వారు ఇచ్చిన సిక్కులకు జీతాలు ఇవ్వాలన్నారు.మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ ఉద్యోగులకు అనారోగ్య సేవలకు పూర్తి జీతం చెల్లించాలన్నారు. ఆన్ కాల్ డ్రైవర్ల జీతాలు వెంటనే పెంచాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుదాస్, రత్నం ,జనార్ధన్ , కుమార్ , విజయుడు, గ్యారేజీ సెక్రెటరీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 17 మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు 60 సంవత్సరాలు పూర్తయిన వారికి వారసత్వ ఉద్యోగాలు కల్పించి గ్రాజువిటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని మాస్టర్ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా వినతిపత్రం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు**


**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఏప్రిల్ 17 రోజున మాస్టర్ పాయింట్లు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల 60 సంవత్సరాలు పూర్తయిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని గ్రాట్యుటీ పెన్షన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు మాట్లాడుతూ మున్సిపల్ సెక్షన్లో పారిశుద్ధ కార్మికులు ఇంజనీర్ కార్మికులు ఏళ్ల తరబడి కరోనా సమయములో తుఫాన్ సమయంలో ప్రజలకు సేవలు అందించిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలను కార్మికులకు చాలా ఇబ్బందికరమైనవని తెలిపారు గవర్నమెంట్ కార్మికులందరికీ 62 సంవత్సరాలు కొనసాగిస్తున్నారని కానీ మున్సిపల్ సెక్షన్ లో మాత్రం కూటమి ప్రభుత్వం అప్కాసును రద్దుచేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని ప్రస్తుతం 60 సంవత్సరాలు పూర్తయిన కార్మికులను వారసత్వ ఉద్యోగాలు కల్పించకుండా గ్రాచువిటీ పెన్షన్ సౌకర్యం కల్పించకుండా కాళీ చేతులతో ఇంటికి పంపించాలని తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు నాయకులు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని 62 సంవత్సరాలు సర్వీసును మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఎండనక వాననక అనేక ఆటంకాలు వచ్చినా పారిశుద్ధ కార్మికులు ప్రజలకు తెల్లవారేసరికి శుభ్రత అందిస్తున్నారని తెలిపారు కాబట్టి పారిశు ద్ధ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి 60 సంవత్సరాలు పూర్తయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని గ్రాచువిటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కరోనా సమయములో అనారోగ్య కారణాలవల్ల మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని పారిశుద్ధ సెక్షన్ సానిటరీ ఇన్స్పెక్టర్ గారికి డిమాండ్ల పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు జె నాగరాజు కే ఇస్మాయిల్ బి మునీంద్ర బి కేసన్న కే కాజా బి రంగస్వామి కే సాల్మన్ తదితరులు డిమాండ్ల పత్రం ఇవ్వడం జరిగింది.

# లోకం కోసం శిలువనెక్కి యేసు క్రీస్తు..

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ఏప్రిల్ 17**

దైవ కుమారుడైన ఏసు క్రీస్తు మానవాళిని పాపాల నుంచి విముక్తం చేయడానికి శిలువ ఎక్కాడు. తన రక్తాన్ని చిందించి మనుషుల పాపాలనూ, దోషాలనూ ప్రక్షాళన చేశాడు. సర్వ లోకానికీ సార్వకాలికమైన శాంతి, క్షమల సందేశాన్ని తన త్యాగంతో ఏసు చాటి చెప్పాడు. ఆ పవిత్రమైన రోజే గుడ్ ఫ్రైడే.మానవునిగా జన్మించాడు కాబట్టి... దేవుని కుమారుడైన ఏసు ప్రభువు మానవ సహజమైన మరణాన్ని స్వీకరించాడు. తన మహిమను ప్రకటించి, లోకంలోని పాపాన్ని తొలగించడం కోసం మనుషులకు బదులుగా శిక్షను అనుభవించానని ప్రకటించాడు. తనను రక్షకుడిగా అంగీకరించిన వారికి పాప క్షమాపణ జరుగుతుందని చాటి చెప్పడానికి మూడవ రోజున తిరిగి సజీవుడై దర్శనమిచ్చాడు. దేవుడు తాను సృష్టించిన సకల జీవరాశుల్లో వివేకాన్నీ, జ్ఞానాన్నీ ఒక్క మానవుడికే ఇచ్చాడు. భూలోక రాజ్యంపై మనుషులకు ఆధిపత్యాన్ని ఇచ్చాడు. దేవుని ఆదేశాల ప్రకారం శాంతి సామరస్యాలతో, సహోదరభావంతో జీవించాల్సిన మానవులు దురాశతో, వ్యామోహాలతో పాప కార్యాలలో మునిగిపోయారు. భూమిని అశాంతిపాలు చేశారు. పతనమైపోతున్న మానవులకు మంచి మార్గాన్ని చూపించడానికి తన పుత్రుడైన ఏసు క్రీస్తును దేవుడు భూమి మీదకు పంపాడు. తన ప్రవర్తనతో, ప్రబోధాలతో మానవాళికి దిశా నిర్దేశం చేశాడు ఏసు ప్రభువు. ఈ లోకానికి తాను వచ్చిన కార్యం పూర్తయిందని ఆయన ముందే గ్రహించాడు. తన మరణం గురించి ఆయన ఒక రోజు ముందే... తన శిష్యులతో చేసిన విందు సందర్భంగా ఆయన ప్రకటించాడు. యేసు క్రీస్తు శిష్యుడైన యూదా ఇస్కరియోత్ 33 నాణేల కోసం ఆయనకు ద్రోహం చేస్తాడు. ఏసు ఉన్న చోటెక్కడో సైనికులకు చెబుతాడు. సైనికులు క్రీస్తును బంధిస్తారు. అ న్యా య ం వై న వి చా ర ణ న ు న్యాయమూర్తుల బృందం ఒకటి జరిపి, ఆయనకు శిక్ష విధిస్తుంది. ఆ శిక్ష అమలు కోసం ఏసును శిలువపై మేకులతో కొట్టి, ఈడ్చుకొని వెళ్తారు. శిలువపై ఆయన ప్రాణాలను విడుస్తాడు. ఆ రోజు శుక్రవారం. అనంతరం మూడవ రోజున... ఆదివారం నాడు ఏసు క్రీస్తు పునరుత్థానం చెందాడు. తన మహిమను ప్రకటించాడు. ఆ రోజును 'ఈస్టర్ పండుగ'గా పాటిస్తారు.



**మరణించడానికి ముందు ఏసు క్రీస్తు చెప్పిన ఆఖరి ఏడు మాటలు:**

తన తండ్రి అయిన యెహోవాతో – "వీళ్ళేం చేస్తున్నారో వీరికి తెలియదు. వీళ్ళను క్షమించు."

శిలువలో తన పక్కన ఉన్న నేరస్తుడితో – "ఈ రోజు నేను నీకు మాటిస్తున్నాను, నువ్వు నాతోపాటు పరలోకంలో ఉంటావు."

తన తల్లితో– (యోహానును చూపించి) "ఇదిగో నీ కుమారుడు"... యోహానుతో– (తల్లి మరియాను చూపిస్తూ) "ఇదిగో! నీ తల్లి!"తండ్రి అయిన యెహోవాతో – (ఏలీ, ఏలీ, లామా సబక్తానీ?) "దేవా! నా దేవా! నా చెయ్యి ఎందుకు విడిచిపెట్టావు?"చివరి క్షణాలు దగ్గరవుతున్నప్పుడు – "నాకు దాహంగా ఉంది."చివరి ఘడియల్లో – "ఇక సమాప్తమైపోయింది."

ఆఖరి మాటగా – "తండ్రీ! నీ చేతికి నా ఆత్మను అప్పగిస్తున్నాను."గుడ్ ఫ్రైడే సందర్భంగా ఈ మాటలను ప్రత్యేకంగా గుర్తు చేసుకోవడం, ప్రత్యేకమైన ప్రార్థనలు చేయడం, ఉపవాస దినంగా పాటించడం ఆనవాయితీ. అలాగే 33 నాణేల కోసం ఆశపడిన శిష్యుడి వంచనకు చిహ్నంగా కొన్ని చోట్ల చర్చిలలో ముప్ఫై మూడు సార్లు గంటలను మోగిస్తారు. గుడ్ ఫ్రైడేని 'హోలీ ఫ్రైడే' అని కూడా అంటారు. మానవునిగా జన్మించాడు కాబట్టి... దేవుని కుమారుడైన ఏసు ప్రభువు మానవ సహజమైన మరణాన్ని స్వీకరించాడు. తన మహిమను ప్రకటించి, లోకంలోని పాపాన్ని తొలగించడం కోసం మనుషులకు బదులుగా శిక్షను అనుభవించానని ప్రకటించాడు. తనను రక్షకుడిగా అంగీకరించిన వారికి పాప క్షమాపణ జరుగుతుందని చాటి చెప్పడానికి మూడవ రోజున తిరిగి సజీవుడై దర్శనమిచ్చాడు. అజ్ఞానంతో తనను శిలువ వేస్తున్న వారిని క్షమించాలని తన తండ్రిని కోరిన ఏసు... నేరస్తులకు తన లోకంలో చోటు ఇస్తానని

మాట ఇచ్చాడు. అజ్ఞానాన్ని విడిచిపెట్టి, దేవుణ్ణి ఆశ్రయిస్తే క్షమాపణ దొరుకుతుందని సందేశం ఇచ్చాడు. దేవునిపైనా, దైవ కుమారుడైన ఏసు క్రీస్తుపైనా విశ్వాసం ఉన్నవారికీ, ఏసు బోధలను మనసులో నిలుపుకొని, ఆయన చూపిన మార్గంలో జీవించినవారికీ పాపాల నుంచి విముక్తి కలుగుతుందనీ, పరలోకంలో వారికి శాశ్వత స్థానం లభిస్తుందనీ పవిత్ర గ్రంథాలు చెబుతున్నాయి.క్రీస్తు మరణం, మూడవ రోజున ఆయన పునరుత్థానం మానవాళి చరిత్రలో అపూర్వ ఘట్టాలు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలు క్రైస్తవ విశ్వాసానికి పునాది.

వక్ఫ్ బోర్డు బిల్లు సవరణకు వ్యతిరేకంగా జామియా మసీద్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నిరసన కార్యక్రమం జరుగును కావున ఎమ్మిగనూరు పట్టణ. మరియు నందవరం మండలం, గోనెగండ్ల మండల. ఎమ్మిగనూరు మండలం ముస్లిం సోదరులందరూ శనివారం ఉదయం 10 గంటలకు జమియా మస్జిద్ దగ్గరికి చేరుకోవలెను ఈ ఊరేగింపు కార్యక్రమానికి తప్పకుండా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుచున్నాము....................... ఇట్లు......



**జామియా మజీద్ ఎమ్మిగనూరు**

# తూకివాకంలోని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరు భేష్: 16వ ఆర్థిక కమిషన్ బృందం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్17**

తూకివాకంలోని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరు బాగుందని 16వ ఆర్థిక కమిషన్ బృందం కితాబిచ్చారు.గురువారం ఉదయం తూకివాకం నందలి తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ (చెత్త నుండి సంపద కేంద్రం) ను పరిశీలించిన 16వ ఆర్థిక కమిషన్ బృంద సభ్యులు రిత్విక్ పాండే, అన్నె జార్జ్ మ్యాథ్యూ, కేకే మిశ్రా, అభయ్ మీనన్, ఆదిత్య పంత్, అమృత తదితర సభ్యులు పరిశీలించగా సదరు ప్లాంట్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, తడి చెత్త నిర్వహణ కంపోస్టు, బయో మెథనైజేశన్ ప్లాంట్, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ తదితర యూనిట్ల గురించి ప్రిన్సిపాల్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సురేష్ కుమార్, జే.నివాస్, తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య పలు అంశాలు



వివరించారు.ఈ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా సుస్థిర వ్యవస్థ ఏర్పాటుతో చెత్త నుండి సంపద తయారీ విధానంపై వివరించారు. తిరుపతి నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త ద్వారా ఏర్పడిన పొడి చెత్త నిర్వహణ చేస్తారని, ఇందులో వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలు తదితరాలను ప్రాసెసింగ్ చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తారని, తడి చెత్త ను నిర్వహణ చేసి కంపోస్టు ఎరువుగా మార్చి రైతులకు, ఉద్యానవనాలకు విక్రయిస్తారని, ఇక మార్కెట్ నుండి వెలువడే వ్యర్థాలు, హోటల్స్ నుండి సేకరించిన వ్యర్థాలను నిర్వహణ చేసి వంట గ్యాస్ ను ఉత్పత్తి చేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే సుమారు 25 టన్నుల భవన నిర్మాణ వ్యర్థాలను నిర్వహణ చేసి ఆరు రకాలుగా గుల్ల, ఇసుకగా మారుస్తారని, ఇలా ఉత్పత్తి అయిన ఇసుక, గుల్ల తో పేవర్స్ తయారు చేస్తారని తెలిపారు. ప్రతిరోజూ తడి చెత్త 150 టన్నులు, 75 టన్నులు పొడి చెత్త నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ట్రీటెడ్ వేస్ట్ నీటిని పరిశ్రమలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లే కార్డుల నిరసన

## ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధిలిఎమ్మిగనూరు ఏప్రిల్ 17 గురువారం**

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ రోజు(17.04.2025) తేదిన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కుప్పం డిపో అధ్యక్ష కార్యదర్శులు, ఎస్ . ఏం రఫీక్,ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో మా యొక్క న్యాయమైన డిమాండ్లను ప్లే కార్డుల ద్వారా ఎమ్మిగనూరు డిపో గేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా స్టేట్ సెక్రటరీ పి.ఏం . డి. ఇస్మాయిల్ మాట్లాడుతూ క్రింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.ప్రధాన డిమాండ్లు:-1/2019 భద్రతా సర్క్యులర్ ను అమలు చేయాలి ఉద్యోగులకు డబుల్ డ్యూటీ అమౌంట్ పెంచాలిఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ ద్వారా వేతనాలు పెంచాలిఉద్యోగులపై విధించే అక్రమ సస్పెన్స్,రిమూవల్స్ ఆపాలిపారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలి4 సంవత్సరాలుగా ఆగిపోయిన అన్నీ క్యాటగిరీల్లో ప్రమోషన్లు ఇవ్వాలి.

ఉత్తేజిత దినపత్రిక



# ఇప్పుడు 1 షేరుకు 1 షేరు ఉచితం..

ఫైనాన్స్ సెక్టార్ కి చెందిన స్మాల్ క్యాప్ కేటగిరి స్టాక్ అయిన క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ కి చెందిన బోర్డు అఫ్ డైరెక్టర్స్ తమ షేర్ హోల్డర్స్ కి 1:1 రేషియోలో



బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలుపడం జరిగింది.

స్మాల్ క్యాప్ కేటగిరి ఫైనాన్స్ సెక్టార్ కంపెనీ క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకి ఆఫర్ ప్రకటించింది. ఇటీవలే సమావేశమైన కంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్లు బోనస్ షేర్ల జారీ చేసేందుకు ఆమోదం తెలుపారు. ఒక షేరు కలిగి ఉన్న వారికి మరో షేరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. మరోవైపు ఈ కంపెనీ స్టాక్ గత ఐదేళ్లలోనే హైరిటర్న్స్ అందించింది. ఏకంగా 1000 శాతానికిపైగా పెరిగింది. ఒక్కసారి లక్ష రూపాయలు పెట్టిన వారికి ఏకంగా రూ.10 లక్షలకుపైగా అందించింది.

కంపెనీ ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం 1:1 రేషియోలో బోనస్ షేర్లు అందించేందుకు కంపెనీ బోర్డు సిఫార్స్ చేసింది. దీని అర్థం రికార్డు తేదీ నాటికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల ఒక ఈక్విటీ షేరు తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నవారికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల మరో ఈక్విటీ షేరును బోనస్ రూపంలో ఉచితంగా జారీ చేయనున్నారు. ఇక ఈ బోనస్ షేర్ల జారీకి అర్హులైన షేర్ హోల్డర్లను నిర్ణయించేందుకు అవసరమైన రికార్డు తేదీని త్వరలోనే ప్రకటిస్తామని కంపెనీ తమ ఎక్స్చేంజ్ ఫైలింగ్ తెలిపింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ షేరు ధర 1.98 శాతం లాభంతో రూ. 40.64 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 65.65 వద్ద ఉండగా.. కనిష్ఠ ధర రూ. 32.51 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 9 శాతం నష్టపోయింది. గత నెల రోజుల్లో ఈ షేరు 15 శాతం నష్టపోయింది. గత ఆరు నెలల్లో 6 శాతం నష్టపోయింది. గత ఏడాది కాలంలో ఈ షేరు 15 శాతం నష్టాన్ని మిగిల్చిం ది. అయితే గత ఐదేళ్లలో 1061 శాతం లాభా న్ని తమ వాటాదారులకు అందించింది. దీంతో లక్ష రూపాయల పెట్టుబడి రూ.11.61 లక్షలకు పైగా అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 261.64 కోట్లుగా ఉంది.

# నెల జీతం ఫ్రీగా పొందొచ్చు.. ఫిబ్రవరి 15 వరకే గడువు!

ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈపీఎఫ్ఓ మరోసారి అవకాశం కల్పించింది. ఈఎల్ఐ స్కీమ్ ద్వారా నెల జీతం ఉచితంగా పొందవచ్చు. ఇందుకు యూఏఎన్ యాక్టివేషన్ గడువును మరోసారి పొడిగించింది. ఫిబ్రవరి 15వ తేదీ వరకే అవకాశం ఉంటుంది. మరి వెంటనే మీ యూఏఎన్ యాక్టివేట్ చేసుకోండి. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహకాలను అర్హులైన వారికి చేర్చేందుకు మరోసారి అవకాశం కల్పించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ ఖాతాతో ఆధార్ లింక్ సంబంధించిన గడువును మరోసారి పొడిగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (%జుూ×%) ద్వారా కల్పిస్తోన్న ప్రోత్సాహల కోసం సదరు అర్హులైన ఉద్యోగులు తమ యూఏఎన్ యాక్టివ్‌లో ఉంచుకోవాలని కోరింది. యూఏఎన్ యాక్టివేషన్ కోసం మరో అవకాశం ఇచ్చింది. యూఏఎన్ యాక్టివేషన్ గడువును ఫిబ్రవరి 15, 2025 వరకు పొడిగించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ అకౌంట్ ఆధార్ సీడింగ్ గడువు ఇప్పుడు ఫిబ్రవరి 15 వరకు ఉంటుంది. ఆలోపు యాక్టివేట్ చేసుకున్న వారికి ఈపీఎఫ్ఓ ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా ఆర్థిక సాయం లభిస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం ప్రోత్సాహకంగా అందిస్తోంది. ఈ మేరకు గడువు పొడిగిస్తున్నట్లు ఫిబ్రవరి 2, 2025 రోజునే కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కంపెనీల యాజమాన్యాలు ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. అర్హులైన వారికి ఈఎల్ఐ బెనిఫిట్స్ లభించేలా యూఏఎన్ యాక్టివేట్ చేసేందుకు కృషి




చేయాలని కోరింది.

ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాన్ని బడ్జెట్ 2024లోనే ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. ఇందులో రెండు కేటగిరీలో ఉంటుంది. స్కీమ్ ఏ ద్వారా కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల శాలరీ ఆర్థిక సాయం అందిస్తారు. స్కీమ్ బీ ద్వారా తయారీ రంగంలోని కంపెనీలు కొత్తగా ఉద్యోగాలు కల్పిస్తే వాటికి ప్రోత్సాహకాలు ఇస్తారు. స్కీమ్ సీ ద్వారా అదనపు ఉద్యోగాలు కల్పించిన కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పిస్తారు.

అవర్ సర్వీసెస్ సెలెక్ట్ చేయాలి. ఆ తర్వాత ఫర్ ఎంప్లాయీస్ ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత మెంబర్ యూఏఎన్ లేదా ఆన్‌లైన్ సర్వీసెస్ పై క్లిక్ చేయాలి. కొత్త పేజీ వస్తుంది. అందులోని ఇంపార్టెంట్ లింక్స్‌లో యాక్టివేట్ యువర్ యూఏఎన్ పై క్లిక్ చేయాలి. మీ యూఏఎన్, పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ వంటి వివరాలు ఎంటర్ చేసి క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి గెట్ ఆథరైజేషన్ పిన్ పై క్లిక్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేయాలి. ఐ అగ్రీపై క్లిక్ చేసి వాలిడేట్ ఓటీపీ అండ్ యాక్టివేట్ యూఏఎన్ పై క్లిక్ చేస్తే సరిపోతుంది.



# ఖాతాల్లో దొంగసొమ్ము మార్పిడి ఇకపై కష్టమే

కృత్రిమ మేధ (ఏఐ)ని ఉత్పత్తి, టెక్నాలజీ రంగాల్లోనే కాకుండా బ్యాంకింగ్ కార్యకలాపాల్లోనూ విస్తృతంగా అమలు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణే 'మ్యూల్‌హంటర్.ఏఐ' అనే టెక్నాలజీ సాధనం. మనీ మ్యూల్ ఖాతాలను పసిగట్టడం, ఆ ఖాతాల్లోని సొమ్మును జప్తు చేయడం ప్రధాన లక్ష్యంగా దీన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆవిష్కరిం చింది. ఈ ప్రాజెక్టులో కెనరా బ్యాంకు, బెంగళూరులోని రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌బీఐహెచ్) క్రియాశీలక పాత్ర పోషించాయి. దీనికి సంబంధించిన ప్రయోగాత్మక ప్రాజెక్టును కెనరా బ్యాంకులో నిర్వహించా రు. మెరుగైన ఫలితాలు రావడంతో, దీన్ని ఇప్పుడు దాదాపు అన్ని బ్యాంకులు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 5 లక్షలకు పైగా మనీ మ్యూల్ ఖాతాలను గుర్తించి, వాటిల్లో లావా దేవీలను నిలిపివేశారు. ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, కెనరా బ్యాంకు, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకుల్లో ఈ తరహా ఖాతాలను అధికంగా గుర్తించారు. ఈ ఖాతాల్లోని రూ.116 కోట్ల సొమ్మును 'ఫ్రీజ్' చేసినట్లు తెలిపారు. 'మ్యూల్‌హంటర్' తో తక్కువ సమయంలోనే మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని వివరించారు. దొంగతనాలు, మోసాలు చేసి సంపాదించిన సొమ్మును (క్రైమ్ మనీ), వేరొకరి బ్యాంకు ఖాతాల ద్వారా అధికారిక సొమ్ముగా మార్చేందుకు ప్రయత్నించడాన్నే 'మనీ మ్యూల్'గా వ్యవహరిస్తున్నారు. ఎంతోకొంత నగదు తీసుకుని, తమ బ్యాంక్ ఖాతా నిర్వహించేందుకు అపరిచిత వ్యక్తులకు అనుమతి ఇచ్చేవారినే మ్యూల్‌గా పేర్కొంటున్నారు. తమ వలకు చిక్కే ఇలాంటి బ్యాంకు ఖాతాదార్ల కోసం నేరగాళ్లు ప్రయత్నాలు చేస్తుంటారు. ఎంతో కొంత సొమ్ము వస్తుందనే ఆశతో, బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన లేని వ్యక్తులు, తమ బ్యాంకు ఖాతా వివరాలను ఈ నేరగాళ్లకు అప్పగిస్తారు. ఈ ఖాతాల్లో ఇష్టారాజ్యంగా లావాదేవీలు నిర్వహించి, ఆ తర్వాత అడ్రసు లేకుండా పోవడం నేరస్తుల నైజం. తదుపరి పోలీసుల దర్యాప్తులో సదరు బ్యాంకు ఖాతాదార్లే, తమ ఖాతాల్లో జరిగిన లావాదేవీలకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. ఇటువంటి ఖాతాలను గుర్తించడం, అందులోని సొమ్మును జప్తు చేయడం ప్రధాన లక్ష్యంగా 'మ్యూల్‌హం టర్.ఏఐ' ని రూపొందించారు. దీని కోసం కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ఈ ఏఐ సాధనం, ప్రత్యేక ఆల్గోరిథమ్ ఉపయోగించి బ్యాంకు ఖాతాలను జల్లెడ పడుతుంది. ఆయా ఖాతాల్లోని లావాదేవీలను విశ్లేషిస్తుంది. అనుమానా స్పద లావాదేవీలు కనిపించిన వెంటనే, ఆ ఖాతాకు 'రెడ్ ఫ్లాగ్' సూచిస్తుంది. ఖాతా 'సీజ్' అవుతుంది. తదుపరి నేరగాళ్లతో పాటు సంబంధిత ఖాతాదార్లకూ ఇబ్బందులు తప్పవు. ఈ కృత్రిమ మేధను అన్ని బ్యాంకుల్లో వినియోగి ంచాలని ఆర్‌బీఐ ఇటీవల సూచించింది. ఆ మేరకు బ్యాంకులు అప్రమత్తం అయ్యాయి. అందువల్ల మున్ముందు బ్యాంకు ఖాతాల ద్వారా 'క్రైమ్ మనీ' ని తరలించడం, వివిధ బ్యాంకులకు బదిలీ చేయడం, దాన్ని అధికారిక సొమ్ముగా మార్చడం కుదరకపోవచ్చు. దీంతోనే ఆగకుండా కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర అవసరాలకు సైతం వినియోగించడానికి ఆర్‌బీఐ, బ్యాంకులు సన్నాహాలు చేస్తున్నాయి. సైబర్ నేరగాళ్ల వలకు బ్యాంకు ఖాతాదార్లు చిక్కి నష్టపోకుండా నివారించడానికి ఫ్రీ-ఏఐ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ రెస్పాన్సిబుల్ అండ్ ఎథికల్ ఎనేబుల్‌మెంట్ ఆఫ్ ఏఐ) అనే కొత్త ప్రాజెక్టును చేపట్టింది. దీని కోసం ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేయడానికి ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటోంది.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్.. ఎయిర్‌టెల్‌లకు లబ్ధి..




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బ్లూచిప్ కంపెనీల్లో టాప్ ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,18,151.75 కోట్లు పెరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ భారీగా పుంజుకోగా, టీసీఎస్, ఎస్బీఐ నష్టాలతో ముగిశాయి.

గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో బ్లూచిప్ కంపెనీల్లో ఆరు కార్పొరేట్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,18,151.75 కోట్లు పెరిగింది. వాటిల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ భారీగా లబ్ధి పొందాయి. గత వారం బీఎస్ఈ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 354.23 పాయింట్లు (0.45శాతం), ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 77.8 పాయింట్లు (0.33 శాతం పెరిగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ భారీగా లబ్ధి పొందాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నష్టాలతో ముగిశాయి. టీసీఎస్, ఎస్బీఐ, హెచ్‌యూఎల్, ఐటీసీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.15 లక్షల కోట్లు కోల్పోయాయి.

హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 32,639.98 కోట్ల వృద్ధితో రూ.13,25,090.58 కోట్లకు చేరుకుంది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.31,003.44 కోట్లు పుంజుకుని రూ.9,56,205.34 కోట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్ ఎం-క్యాప్ రూ.29,032.08 కోట్లు పెరిగి రూ.5,24,312.82 కోట్ల వద్ద ముగిసింది.

ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.21,114.32 కోట్ల వృద్ధితో రూ.7,90,074.08 కోట్ల వద్ద స్థిర పడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.2,977.12 కోట్లు పెరిగి రూ.17,14,348.66 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.1,384.81 కోట్లు పుంజుకుని రూ.8,87,632.56 కోట్ల వద్ద ముగిసింది.

ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.39,474.45 కోట్ల పతనంతో రూ.5,39,129.60 కోట్లతో సరిపెట్టు కుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.33,704.89 కోట్లు నష్టపోయి రూ.5,55,361.14 కోట్లకు పరిమితమైంది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.25,926.02 కోట్లు కోల్పోయి రూ.6,57,789.12 కోట్ల వద్ద నిలిచింది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.16,064.31 కోట్లు నష్టపోయి రూ.14,57,854.09 కోట్ల వద్ద ముగిసింది.

గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30లో టాప్-10 సంస్థల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్ నిలిచాయి.

# ముస్లింల అడ్డాలో ఆప్‌ను దెబ్బకొట్టి బీజేపీ గెలుపు

ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని మజ్లిస్ పార్టీ దెబ్బకొట్టింది. ముస్లింల అడ్డాలో ఓట్లు చీల్చడంతో అక్కడ బీజేపీ విజయం సాధించింది. ఢిల్లీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసిన మజ్లిస్.. ఏం ప్రభావం చూపకపోయినా ఓట్ల శాతాన్ని మాత్రం చీల్చింది. ముస్తాఫాబాద్, ఓక్లా నియోజకవర్గాల్లో ఎంఐఎం అభ్యర్థులు పోటీ చేయగా.. ఆ స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. ఇందులో మరీ ముఖ్యంగా ముస్లిం ఓటర్లు బాగా ఉండే ముస్తాఫాబాద్ స్థానంలో ఓట్లు చీలిపోవడంతో కాషాయపార్టీ గెలుపొందింది. దేశంలోని వివిధ ఎన్నికల్లో ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్-ఏఐఎంఐఎం పోటీ చేసిన ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుంది అనే వాదన ఉంది.



ఇప్పుడు ఇదే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది. ఢిల్లీ ఎన్నికల్లో ముస్తాఫాబాద్, ఓక్లా నియోజకవర్గాల్లో ఎంఐఎం పార్టీ తమ అభ్యర్థులను రంగంలోకి దింపింది. అయితే ఈ రెండు చోట్లా ఆ పార్టీ ఓటమి పాలైంది. అయితే కీలకంగా ఉన్న ముస్తాఫాబాద్ స్థానంలో ఆ పార్టీ ఆప్‌కు పడే ఓట్లను చీల్చిందని.. ఫలితంగా ఆ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారనే వాదన బలంగా తెరపైకి వచ్చింది. అయితే ముస్తాఫాబాద్ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ తరఫున తాహిర్ హుస్సేన్ పోటీ చేశారు. అయితే 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా తాహిర్ హుస్సేన్ ఉన్నారు. ఈ కేసులో జైలుకు వెళ్లిన ఆయన.. ఎన్నికల వేళ.. బెయిల్‌పై బయటికి వచ్చి ప్రచారం చేశారు. ఈ నియోజకవర్గంలో ముస్తఫాబాద్ బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్ ఘన విజయం సాధించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి ఆదిల్ అహ్మద్ ఖాన్‌పై 17,578 ఓట్ల తేడాతో మోహన్ సింగ్ బిస్త్ గెలిచారు. ఇక మూడో స్థానంలో నిలిచిన తాహిర్ హుస్సేన్‌కు 33,474 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలీ మెహందీకి కేవలం 11,763 ఓట్లు మాత్రమే పడ్డాయి.

ఓట్ల శాతం పరంగా చూస్తే బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్‌కు 42.36 శాతం.. ఆప్ అభ్యర్థి ఆదిల్ అహ్మద్ ఖాన్‌కు 33.62 శాతం.. ఎంఐఎం అభ్యర్థి తాహిర్ హుస్సేన్‌కు 16.64 శాతం వచ్చాయి. అయితే ఈ ఎన్నికల్లో తాహిర్ హుస్సేనే గెలవకపోయినప్పటికీ ఆయనకు మంచి ఓట్లే పడ్డాయి. ఈ నియోజకవర్గంలో ఆప్‌కు పడే ముస్లిం ఓట్లు కాస్తా.. ఎంఐఎం అభ్యర్థికి పడటంతో ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్ గెలిచారనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా ఉన్న తాహిర్ హుస్సేన్ బెయిల్‌పై బయటికి వచ్చి ముస్తాఫాబాద్ ఎన్నికల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా ఈ ఎన్నికల్లో తాహిర్ హుస్సేన్ కోసం ప్రచారం చేశారు. ఇక ముస్తాఫాబాద్‌లో 2.6 లక్షల మంది ఓటర్లు ఉండగా.. అందులో 40 శాతం ముస్లింలు, 60 శాతం హిందువులు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎంఐఎం తరఫున తాహిర్ హుస్సేన్ బరిలోకి దిగడంతో ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి లబ్ధి చేకూర్చారని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు ఎన్నికల ప్రచారంలోనే ఆరోపించాయి. 2020 ఫిబ్రవరి 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈశాన్య ఢిల్లీలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో మొత్తం 53 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వారిలో 40 మంది ముస్లింలు ఉండగా..

మరో 13 మంది హిందువులు ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా ఉన్న తాహిర్ హుస్సేన్‌పై.. అల్లర్లలో అతని పేరు తెరపైకి రావడంతో ఆప్ ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇక ఐబీ ఉద్యోగి అంకిత్ శర్మ హత్యతో పాటు పలు కేసులు కూడా తాహిర్ హుస్సేన్‌పై నమోదయ్యాయి. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం తాహిర్ హుస్సేన్‌పై 10 ఎఫ్ఐఆర్లు, ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు ఉన్నాయి. అతడికి సుమారు రూ.42 లక్షల చరాస్తులు. ఆయన భార్య పేరుతో రూ.43 లక్షల విలువైన చరాస్తులు ఉన్నాయి. స్థిరాస్తుల విషయానికొస్తే ఆయనకు రూ.8.85 కోట్లు.. ఆయన భార్యకు రూ.9 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి.

# యూఎస్ఎయిడ్‌పై ట్రంప్‌నకు ఎదురుదెబ్బ

సహాయ సంస్థ 'యూఎస్ఎయిడ్'ను నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షుడు ట్రంప్, ఆయన స్నేహితుడు ఎలాన్ మస్క్‌లు చేపట్టిన చర్యలకు బ్రేక్ పడింది. ఈ సంస్థలో పనిచేస్తున్న వేలమంది సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రణాళికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు ఆదేశించారు.



సహాయ సంస్థ యూఎస్ఎయిడ్'ను నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షుడు ట్రంప్, ఆయన స్నేహితుడు ఎలాన్ మస్క్‌లు చేపట్టిన చర్యలకు బ్రేక్ పడింది. ఈ సంస్థలో పనిచేస్తున్న వేలమంది సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రణాళికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు ఆదేశించారు. విదేశాల్లో పనిచేస్తున్న యూఎస్ఎయిడ్ సంస్థ సిబ్బంది, వారి కుటుంబాలను ప్రభుత్వ ఖర్చుతో అమెరికాకు తీసుకువచ్చేందుకు 30 రోజుల పరిపాలనా పరమైన సెలవులో ఉంచడానికి సంబంధించిన ఆదేశాలనూ అడ్డుకునేందుకు యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోల్స్ అంగీకరించారు. అధ్యక్షుడి ఆదేశాలు అమెరికా సిబ్బంది, వారి భార్యాపిల్లలను అనవసరమైన ప్రమాదంలో పడేస్తాయని, ఆర్థికంగా నష్టం చేకూరుస్తాయని ఈ సందర్భంగా న్యాయమూర్తి పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రభుత్వ రహస్య సమాచారాన్ని పొందే వీలును ట్రంప్ రద్దు చేశారు. బైడెన్ రహస్య సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం లేదని, ఆయనకు రోజువారీ ప్రాతిపదికన సమాచారం నివేదించే సదుపాయాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించారు. "2021లో బైడెన్ అప్పటికి దేశ మాజీ అధ్యక్షుడినైన నాకు జాతీయ భద్రత గురించి సమాచారం అందించకుండా దేశ గూఢచార విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. నేను అదే సంప్రదాయాన్ని అనుసరిస్తున్నా" అని ట్రంప్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# ఢిల్లీ సీఎం పదవికి ఆతిశీ రాజీనామా..

ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపించారు. ఢిల్లీలో ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎన్నికల్లో ఓడిపోయి.. బీజేపీ గెలిచింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలుగా ఆతిశీ రాజీనామా చేశారు. మరోవైపు.. ఆప్ అగ్రనేతల్లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా ఓడిపోయినా.. ఆతిశీ మాత్రం తన నియోజకవర్గం లో విజయం సాధించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మొత్తం 70 స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీలో ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. ఈ ఫలితాల్లో అధికార ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితం కాగా.. ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ 48 స్థానాల్లో గెలిచి.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దపై కాషాయ జెండాను ఎగురవేసింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో అధికార మార్పు జరగనుంది. ఇందుకోసం ఇప్పటివరకు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆతిశీ.. ఆదివారం రాజీనామా చేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు తన రాజీనామా లేఖను.. ఆతిశీ సమర్పించారు.



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సౌరభ్ భరద్వాజ్ ఘోర ఓటమిని చవిచూశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం కల్కాజీ నియోజకవర్గం నుంచి స్వల్ప తేడాతో గెలుపొందారు. ఒకానొక దశలో వెనుకంజలో ఉన్న ఆతిశీ.. చివర్లో పుంజుకుని బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరిపై 3521 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అయితే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మాట్లాడిన ఆతిశీ.. ఈ ఎన్నికల్లో ఓటమి ఆప్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పేర్కొన్నారు. ఇక తనపై నమ్మకం ఉంచి.. తనను గెలిపించినందుకు తన నియోజకవర్గం కల్కాజీ ఓటర్లకు ఆతిశీ ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ చేస్తున్న అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని ఆతిశీ స్పష్టం చేశారు.

# బస్సును ఢీకొట్టిన ట్రక్కు.. మంటలు చెలరేగి 41 మంది సజీవ దహనం

మెక్సికో దేశంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అతి వేగంగా వచ్చిన ఓ ట్రక్కు.. బస్సును ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంట లు చెలరేగి.. బస్సు తగలబడిపోయింది. ఈ ఘటనతో ఆ బస్సులోని 41 మంది కాలిబూడి దయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది.. సంఘటనా స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలు కాలిపోవ డంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది. మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సును.. ట్రక్కు ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ట్రక్కు ఢీకొట్టడంతో బస్సులో మంటలు అంటు కున్నాయి. చూస్తుండగానే క్షణాల్లో మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి. దీంతో ఆ బస్సులో ఉన్న ప్రయాణికులు బయటకు రావడ ం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే వారికి మంటలు అంటుకోవడంతో ఏకంగా 41 మంది ప్రయాణికులు ఆ బస్సులోనే మంటలు అంటుకుని.. సజీవ దహనం అయ్యారు. మరికొందరు గాయాలతో బయటపడి ప్రాణాలు దక్కించుకున్నా రు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 48 ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ట్రక్కు డ్రైవర్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడిం చారు. దక్షిణ మెక్సికోలోని కాన్కున్ నుంచి టబాస్కోకు బస్సు వెళ్తుండగా.. ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మొత్తం బస్సులో 48 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా.. అందులో 38 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ప్రమాదానికి కారణం అయిన ట్రక్కు డ్రైవర్ కూడా ఈ ప్రమాదంలో చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. ట్రక్కు ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగడంతో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఇప్పటివరకు దాదాపు



అన్ని మృతదేహాలను వెలికితీశామని చెప్పిన అధికారు లు.. మరికొన్ని అందులోనే ఉండిపోయినట్లు వెల్లడించారు. ప్రమాదం ధాటికి బస్సు పూర్తిగా దగ్ధమైనట్లు అధికారులు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి వివరాలను సేకరించి.. వారి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అయితే మృతదేహాలు మంటల్లో పూర్తిగా కాలిపోవడంతో.. వారిని గుర్తించడం కష్టంగా మారిందని చెబుతున్నారు. ఈ ఘోర ప్రమాదం పై టబాస్కో రాష్ట్రంలోని కోమల్‌కాల్కో నగర మేయర్ ఓవిడియో పెరాల్టా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాన్కున్ నుంచి టబాస్కోకు వెళ్లే బస్సు ప్రమా దానికి గురి కావడం పట్ల తీవ్రం గా చింతి స్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుం బాలకు సంతాపం తెలియజేశారు. మృతుల కుటుం బాలకు అన్ని విధాలుగా ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ఇక గాయపడిన వారిని హుటాహుటిన సమీపంలో ఉన్న ఆస్పత్రికి తర లించి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు వెల్లడిం చారు. ఈ బస్సు ప్రమాద ఘటనపై సదరు బస్సు ఏజెన్సీ స్పందించింది. ప్రమాద సమ యంలో బస్సు పరిమిత వేగంలోనే ప్రయాణి స్తోందని.. ప్రమాదానికి గల కారణం ఏంటి అనే దానిపై ఆరా తీస్తున్నామని వివరించింది. ఈ కేసు దర్యాప్తులో అధికారులకు పూర్తిగా సహకరిస్తామని బస్సు కంపెనీ స్పష్టం చేసింది.



## పార్లమెంట్‌లో తెలంగాణ ఎంపీల అటెండెన్స్..

తెలంగాణ ఎంపీల పార్లమెంటు హాజరు, ప్రశ్నలు, చర్చల్లో పాల్గొనడంపై ఆసక్తికర వివరాలు వెల్లడయ్యాయి. కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ 100 శాతం హాజరుతో టాప్‌లో ఉన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అత్యధికంగా 80 ప్రశ్నలు అడిగారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ 21 చర్చలతో ఆ విషయంలో టాప్‌లో నిలిచారు. నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి మాత్రం అతి తక్కువ హాజరు, ప్రశ్నలు, చర్చలతో చివరి ప్లేస్‌లో నిలిచారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ సమావేశాలు కీలకమైనవి. ఇవి చట్టాలను రూపొందించడానికి, ప్రభుత్వం జవాబుదారీతనాన్ని కలిగి ఉండటానికి, ప్రజల సమస్యలను చర్చించటానికి పార్లమెంట్ ముఖ్య వేదిక. పార్లమెంట్ సమావేశాలలో దేశంలోని ముఖ్యమైన సమస్యలు, సామాజిక అంశాలు, ఆర్థిక పరిస్థితులు, ఇతర జాతీయ ప్రాముఖ్యత కలిగిన విషయాలపై సభ్యుల మధ్య చర్చలు జరుగుతాయి. దీని ద్వారా ప్రజల అభిప్రాయాలు ప్రభుత్వానికి తెలుస్తాయి. భుత్వ విధానాలు, చర్యలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు. పార్లమెంట్ సభ్యులు సభ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనటంతో పాటు చట్టాలు రూపొందించడం, ప్రభుత్వ విధానాలపై చర్చించడం వంటి ముఖ్యమైన విధులను నిర్వర్తించడం చాలా ముఖ్యం.

తెలంగాణ నుంచి 17 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న సగంతి తెలిసిందే. కాంగ్రెస్ నుంచి 8 మంది ఎంపీలు, బీజేపీ నుంచి 8 మంది, ఎంఐఎం నుంచి ఒకరు ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే పార్లమెంట్ సమావేశాలకు తెలంగాణ ఎంపీల హాజరు శాతం, అడిగిన ప్రశ్నలు, చర్చల్లో పాల్గొనటంపై ఆసక్తికర వివరాలు వెల్లడయ్యాయి. జూన్ 2024 నుంచి 4 ఏప్రిల్ 2025 మధ్య పార్లమెంట్ సమావేశాలకు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి 100 శాతం హాజరయ్యారు. ఆ తర్వాత బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి 95 శాతం హాజరు నమోదు చేశారు. మరో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అత్యధికంగా 80 ప్రశ్నలు వేసి 91 శాతం సమావేశాలకు హాజరయ్యారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చర్చల్లో టాప్‌లో ఉన్నారు. ఆయన 21 చర్చల్లో పాల్గొన్నారు. నల్గొండ ఎంపీ రఘువీర్ అతి తక్కువ హాజరుతో పాటుగా.. తక్కువ ప్రశ్నలు, చర్చల్లో పాల్గొన్నారు.

## అదే నిజమైతే సీఎస్ జైలుకు వెళ్లాల్సిందే



హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో నేడు (ఏప్రిల్ 16) విచారణ జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు ఏమాత్రం విరుద్ధంగా వ్యవహరించినా ఊరుకునేది లేదని ధర్మాసనం హెచ్చరించింది. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. ఈ భూముల్లో చెట్లు నరికివేయడంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సీరియస్ అయింది. చెట్ల పునరుద్ధరణకు ప్రణాళికతో రావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తి లేదని తేల్చి చెప్పింది. తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది.

జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును నేడు విచారించింది. చెట్లను ఇష్టానుసారంగా నరికివేయడాన్ని సమర్థించుకోవడం సరికాదని ప్రభుత్వానికి చురకలంటించింది. చెట్ల పునరుద్ధరణపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక ప్రణాళికతో రావాలని కోర్టు ఆదేశించింది. చెట్లు కొట్టేసే ముందు 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ముందస్తు అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టంగా చెప్పాలంది. అనుమతులు తీసుకోకుండా చెట్లు కొట్టివేసినట్లు తేలితే తెలంగాణ సీఎస్ సహా సంబంధిత అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించింది. వారిని కాపాడాలనుకుంటే.. విధ్వంసం సృష్టించిన 100 ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరింది. చెట్ల పునరుద్ధరణను వ్యతిరేకిస్తే.. ఆ భూముల్లోనే తాత్కాలిక జైలును కట్టి వారిని అందులోకి పంపుతామని ధర్మాసనం హాట్ కామెంట్స్ చేసింది. కోర్టు నోటీసు లేకుండా వివాదాస్పద భూమిలో ఒక్క చెట్టు కూడా నరకొద్దని ఆదేశించింది. తీర్పు వెలువరించిన తర్వాత కూడా ఆ ప్రాంతంలో బుల్డోజర్లు ఎందుకున్నాయని ప్రశ్నించింది. ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు సమాధానమిస్తూ.. ప్రతిపక్షాలు ఫేక్ వీడియోలతో ప్రభుత్వంపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశాయని తెలిపారు. కొన్ని మినహాయింపులకు లోబడే చెట్లను తొలగించామని చెప్పారు. ప్రస్తుతం ఆ భూముల్లో అన్ని పనులు నిలిపివేశామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని కోర్టుకు విన్నవించారు.

వాదనలు విన్న ధర్మాసనం కంచ గచ్చిబౌలి భూములపై స్టేటస్ కో కొనసాగుతుందని తెలిపింది. తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది. భూముల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారు..? ఎంత కాలంలో పూర్తి చేస్తారు..? జంతువులను ఎలా సంరక్షిస్తారు..? అనే అంశాలపై ప్రణాళికను 4 వారాల్లోగా సమర్పించాలని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# ఇంకుడు గుంతలు లేని వారికి తీపికబురు..




గ్రేటర్ హైదరాబాద్‌లో ఇంకుడు గుంతలు నిర్మించని వారికి ట్యాంకర్లపై రెట్టింపు ఛార్జీల వసూలు నిర్ణయాన్ని వాటర్ బోర్డు వాయిదా వేసింది. గత ఏడాది అధిక ట్యాంకర్ బుకింగ్‌లు జరిగిన ప్రాంతాల్లో సర్వే చేసి.. ఇంకుడు గుంతలు లేకపోవడమే కారణమని గుర్తించారు. ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం.. ఈ ఏడాది నిర్మించిన గుంతల ఫలితం వెంటనే తెలియకపోవడంతో ఈ నిర్ణయం వచ్చే ఏడాదికి వాయిదా పడింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి సంరక్షణ చర్యలను ప్రోత్సహించేందుకు జలమండలి గతంలో తీసుకున్న కీలక నిర్ణయం వాయిదా పడింది. ఇంకుడు గుంతలు నిర్మించుకోని ఇళ్లకు వేసవిలో నీటి ట్యాంకర్లు బుక్ చేసుకుంటే రెట్టింపు ఛార్జీలు వసూలు చేయాలనే ప్రతిపాదనను జలమండలి ప్రస్తుతానికి అమలు చేయడం లేదు. గత వేసవిలో కొన్ని ప్రత్యేక ప్రాంతాల నుండి నీటి ట్యాంకర్ల కోసం భారీ సంఖ్యలో అభ్యర్థనలు రావడంతో జలమండలి లోతుగా విచారణ చేపట్టింది. ఆ సర్వేలో.. చాలా ఇళ్లలో ఇంకుడు గుంతలు లేకపోవడం వల్లే బోర్లు త్వరగా ఎండిపోయి, ప్రజలు ట్యాంకర్లపై ఆధారపడుతున్నారని గుర్తించారు.

దీనిని నివారించడానికి.. జలమండలి ప్రజలకు ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను తెలియజేస్తూ వాటిని నిర్మించుకోవాలని సూచించింది. అంతేకాకుండా.. సూచనలను పట్టించుకోని వారు వేసవిలో ట్యాంకర్లు బుక్ చేసుకుంటే రెట్టింపు ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయించింది. గత సంవత్సరం నమోదైన ట్యాంకర్ బుకింగ్‌ల సరళిని పరిశీలించిన జలమండలి.. ఈసారి కూడా అవే ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అభ్యర్థనలు వస్తున్నట్లు గుర్తించింది.

దీంతో రెట్టింపు ఛార్జీల వసూలుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిక కూడా సమర్పించింది. అయితే.. ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకపోవడం.. ఈ ఏడాది నిర్మించుకున్న ఇంకుడు గుంతల వల్ల వెంటనే ప్రయోజనం ఉండకపోవచ్చనే అభిప్రాయంతో.. ఈ నిర్ణయాన్ని వచ్చే ఏడాది వేసవి నుండి అమలు చేయాలని జలమండలి భావిస్తోంది. దీని ఫలితంగా.. ఈ వేసవిలో ట్యాంకర్లు బుక్ చేసుకునే వారందరికీ సాధారణ ఛార్జీలే వర్తిస్తాయి.

గ్రేటర్ హైదరాబాద్‌లో పశ్చిమ ప్రాంతంలోనే బోర్లు ఎక్కువగా ఎండిపోతున్నాయి. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, మియాపూర్, ఎస్ఆర్ నగర్, కుత్బుల్లాపూర్, హైటెక్ సిటీ, ఐటీ కారిడార్ వంటి ప్రాంతాల నుండి నీటి ట్యాంకర్ల కోసం అధిక సంఖ్యలో అభ్యర్థనలు వచ్చాయి. జలమండలి సేకరించిన వివరాల ప్రకారం.. దాదాపు 42 వేల మంది వినియోగదారులు ఉండగా.. వీరిలో 90 శాతం మంది పశ్చిమ నగర ప్రాంతానికి చెందినవారే ట్యాంకర్లు బుక్ చేసుకుంటున్నారు. జలమండలి అధికారులు ఈ ఇళ్లను సందర్శించి.. ఇంకుడు



గుంతలు లేని 17 వేల మందికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారికి ఇంకుడు గుంతల ఆవశ్యకతను వివరిస్తూ కౌన్సెలింగ్ కూడా ఇచ్చారు. దీంతో దాదాపు ఐదు వేల మంది ఇంకుడు గుంతలు నిర్మించుకున్నారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోని వారిపై ఒత్తిడి పెంచే ప్రయత్నంలో భాగంగా.. ట్యాంకర్ బుకింగ్‌లపై రెట్టింపు ఛార్జీలు విధిస్తామని జలమండలి హెచ్చరించింది. అయితే.. ప్రస్తుతం నిర్మించిన ఇంకుడు గుంతలు ఏ మేరకు ప్రభావవంతంగా పనిచేస్తున్నాయనేది వచ్చే వర్షాకాలంలో తెలుస్తుంది. దీనితో పాటు ప్రభుత్వం నుండి కూడా స్పష్టమైన ఆదేశాలు లభించకపోవడంతో.. ఈ ఏడాది ట్యాంకర్ల బుకింగ్‌పై అదనపు ఛార్జీల వసూలు నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# భూ భారతి మార్గదర్శకాలు విడుదల..

తెలంగాణ ప్రభుత్వం మెరుగైన భూ పరిపాలన కోసం భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ముందుగా నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపడుతోంది. భూ రికార్డుల తయారీ, మార్పులు, నిర్వహణ ఈ చట్టం కింద జరుగుతాయి. దరఖాస్తు చేసుకున్న 60 రోజుల్లో సమస్య పరిష్కారం.. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, వారసత్వ భూముల హక్కులు, మ్యుటేషన్‌కు 30 రోజుల గడువు.. భూదార్ కార్డుల జారీ, కొత్త పాసుపుస్తకాల జారీ వంటి అనేక అంశాలు ఇందులో ఉన్నాయి. అప్పీళ్లు , రివిజన్‌కు కూడా అవకాశం ఉంది. పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుంది.

రాష్ట్రంలో భూ పరిపాలనను మరింత మెరుగుపరచాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ నూతన చట్టం సమగ్ర అమలుకు ముందు.. ప్రభుత్వం ఒక వ్యూహాత్మక అడుగు వేసింది. రాష్ట్రంలోని నాలుగు వేర్వేరు మండలాలను ఎంపిక చేసి.. అక్కడ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ పైలట్ ప్రాజెక్టు కోసం నారాయణపేట జిల్లాలోని మద్దూరు, ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి, ములుగు జిల్లాలోని వెంకటాపూర్, కామారెడ్డి జిల్లాలోని లింగంపేట మండలాలను ఎంపిక చేశారు.

ప్రభుత్వం చట్టం ప్రకారం అన్నీ జరుగుతాయని స్పష్టం చేస్తున్నప్పటికీ.. ఈ పైలట్ ప్రాజెక్ట్ ఆవశ్యకతపై పలు చర్చలు జరుగుతున్నాయి. అయితే.. అధికారులు ఈ సందేహాలకు సమాధానమిస్తూ, గ్రామ స్థాయిలో ఉన్న భూ సంబంధిత సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకోవడానికి, చట్టం అమలులో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే గుర్తించడానికి ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంపిక చేసిన మండలాల్లో.. ఈ నెల 17వ తేదీ నుండి రెవెన్యూ అధికారులు ప్రతి రైతు నుండి స్వయంగా దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులను కూలంకషంగా అధ్యయనం చేస్తారు. ఆ తర్వాత.. మే ఒకటో తేదీ నుండి ప్రతి జిల్లా నుండి ఒక మండలాన్ని ఎంపిక చేసి.. అక్కడ పైలట్ ప్రాజెక్టును ఒక అధ్యయనంగా చేపట్టి.. దాని ఫలితాలను విశ్లేషిస్తారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత.. జూన్ ఒకటో తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. ఈ సదస్సుల ద్వారా అన్ని గ్రామాల్లోని భూ సమస్యలను గుర్తించి.. వాటి పరిష్కారానికి కృషి చేయనున్నారు.

ఈ నేపథ్యంలో.. భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడం.. రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం జారీ చేయడం.. భూమి క్రయ విక్రయాల వివరాలను తక్షణమే ఆన్‌లైన్‌లో మార్చడం వంటి అనేక ముఖ్యమైన అంశాలతో కూడిన భూ భారతి చట్టం మార్గదర్శకాలను ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. ఈ మార్గదర్శకాలతో పాటు.. చట్టం అమలును అధికారికంగా ప్రకటిస్తూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిత్తల్ వేర్వేరుగా జీవో నం: 36, 39 లను జారీ చేశారు. జీవో 36 ప్రకారం.. భూ భారతి చట్టం ఏప్రిల్ 14, 2025 నుండి రాష్ట్రంలో అధికారికంగా అమల్లోకి వచ్చింది. జీవో 39 ద్వారా చట్టం సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేశారు. చట్టం అమల్లో ఉన్న ప్రతి ప్రాంతానికి ఈ నిబంధనలు వర్తిస్తాయి.




భూ భారతి చట్టం కింద.. ప్రతి గ్రామంలో ఉన్న అన్ని రకాల భూములకు సంబంధించిన రికార్డుల తయారీ.. వాటిలో మార్పులు, వాటి నిర్వహణ జరుగుతుంది. ఈ రికార్డులన్నింటినీ ఎప్పటికప్పుడు భూ భారతి పోర్టల్‌లో ప్రజలందరికీ అందుబాటులో ఉంచుతారు. ఒకవేళ భూ రికార్డుల్లో ఏమైనా తప్పులు దొర్లినా లేదా హక్కుల రికార్డులో తమ వివరాలు లేకపోయినా.. సంబంధిత వ్యక్తులు ఈ చట్టం అమల్లోకి వచ్చిన ఒక సంవత్సరం లోపు నిర్దేశిత రుసుము చెల్లించి భూ భారతి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వారు తమ దరఖాస్తుకు మద్దతుగా ప్రభుత్వం గతంలో జారీ చేసిన పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్స్, పహాణీలు లేదా రిజిస్టర్ డాక్యుమెంట్లు, ఇతర సంబంధిత పత్రాలతో పాటు ఒక అఫిడవిట్‌ను కూడా జత చేయాల్సి ఉంటుంది.

## సూర్యాపేట జిల్లాలో విషాదం.. ఆటో బోల్తా..

సూర్యాపేట జిల్లాలో మిరప కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడటంతో మాదరబోయిన యాదమ్మ అనే మహిళ మృతి చెందింది. మరో పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. కుక్క అడ్డు రావడంతో ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టింది. యాదమ్మ మరణంతో ఆమె కుటుంబ సభ్యుల వేదన వర్ణనాతీతంగా మారింది. ఆమె భర్త, పిల్లల ఆర్తనాదాలు ఆ ప్రాంతాన్నంతా కలచివేస్తున్నాయి. ఆటోలో ఉన్న మిగతా పది మంది తీవ్రంగా గాయపడటంతో వారిని వెంటనే సూర్యాపేట జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పొద్దుపొద్దున్నే లేచి.. తమ పిల్లల ఆకలి తీర్చడానికి.. రేపటి రోజును నెట్టుకురావడానికి ఊరిలో పనులు వెతుక్కునే నిరుపేదలు వాళ్ళు. కొందరు పత్తి చేనుకు కూలికి వెళ్తుంటారు.. మరికొందరు మిరప తోటలో కాయలు కోసేందుకు పరుగులు తీస్తారు. తమ ఊళ్లో పని దొరికితే నడుచుకుంటూ వెళ్తారు.. కానీ వేరే ఊరికి వెళ్లాలంటే మాత్రం ఒక గుంపుగా చేరి.. ఆటోనో




లేక ట్రాక్టరో ఎక్కి వెళ్తుంటారు. రోజు కూలి చేస్తేనే కడుపు నిండే ఆ బతుకుల్లో.. ఊహించని విషాదం ఒక కుటుంబాన్ని కకావికలం చేసింది. సూర్యాపేట జిల్లాలో కూలి పనికి వెళ్తున్న ఆటో బోల్తా పడటంతో ఒక నిండు ప్రాణం గాలిలో కలిసిపోయింది.

మిరపకాయలు తెంపడానికి ఉదయాన్నే నవ్వుతూ వెళ్లిన ఆ తల్లి.. సాయంత్రానికి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఆ ఊరంతా ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం కోట పహాడ్ వద్ద మిరప కూలీలతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. టేకుమట్ల గ్రామానికి చెందిన కూలీలు బొప్పారంలో మిరపకాయలు తెంపడానికి ఆటోలో బయలుదేరారు.

కానీ.. కోటపాడు ఊరి సమీపంలోకి రాగానే.. హఠాత్తుగా ఒక కుక్క అడ్డు రావడంతో.. దానిని తప్పించబోయిన డ్రైవర్ ఒక్కసారిగా ఆటోను తిప్పాడు. క్షణాల్లో అదుపుతప్పిన ఆటో భయంకరంగా పల్టీలు కొట్టింది. ఆటోలో ఉన్న కూలీలందరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మాదరబోయిన యాదమ్మ అనే మహిళ తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. యాదమ్మ మరణంతో ఆమె కుటుంబ సభ్యుల వేదన వర్ణనాతీతంగా మారింది. ఆమె భర్త, పిల్లల ఆర్తనాదాలు ఆ ప్రాంతాన్నంతా కలచివేస్తున్నాయి. ఆటోలో ఉన్న మిగతా పది మంది తీవ్రంగా గాయపడటంతో వారిని వెంటనే సూర్యాపేట జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నా రు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉస్మానియాలో ఇంత మంచి వైద్యమా..? డాక్టర్లను జన్మలో మరిచిపోలేం..

తెలంగాణ వైద్యారోగ్య రంగంలో గణనీయమైన వృద్ధిని సాధించింది. హైదరాబాద్ అయితే ప్రపంచానికి మెడికల్ హబ్‌గా మారింది. దేశ, విదేశాల నుంచి రోగులు నగరానికి వచ్చి ట్రీట్‌మెంట్ చేయించుకుంటున్నారు. అయితే ప్రైవేటు హాస్పిటల్స్‌లో అత్యాధునిక సౌకర్యాలు ఉన్నా.. ప్రభుత్వ ఆసుపత్రిల్లో సరైన సౌకర్యాలు ఉండవనే అపోహ ప్రజల్లో ఉంది. డాక్టర్ల నిర్లక్ష్యం, అపరిశుభ్రమైన పరిస్థితులు, సరైన నిర్వహణ లేకపోవటం, డాక్టర్ అపాయింట్‌మెంట్ కోసం, రిపోర్టుల కోసం ఎక్కువ గంటలు వేచి ఉండాల్సి వస్తోందనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్, గాంధీ వంటి ఆసుపత్రుల్లో రోగులకు సరైన వైద్య సేవలందవనే చెడ్డ పేరు ఉంది.అయితే ఎక్కడో ఓ చోట అలాంటి పరిస్థితులు ఉన్నా.. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రం మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. తాజాగా ఉస్మానియా ఆసుపత్రి, అక్కడ అందుతున్న వైద్య సేవలు, డాక్టర్ల పనితీరుపై రవితేజ అనే ఏపీ యువకుడు ఎమోషనల్ ట్వీట్ చేశారు. తమ బంధువుల యువకుడు అనారోగ్యానికి గురి కాగా.. సత్వరమే స్పందించి ఉస్మానియా ఆసుపత్రి డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందించారని కొనియాడారు. పక్క రాష్ట్రం నుంచి వచ్చినా.. ఆలస్యం లేకుండా ట్రీట్‌మెంట్ అందించారన్నారు. అందుకు సంబంధించిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

'ఉగాది రోజున హైదరాబాద్ నుంచి షిర్డీకి వెళ్లే ట్రైన్ రాత్రికి ఉందని.. హైదరాబాద్ చూద్దామని తిరుగుతూ ఉండగా రాయదుర్గ్ మెట్రో స్టేషన్‌లో మా అక్క కొడుక్కి ఒక్కసారిగా శ్వాస అందలేదు. ఏం చేయాలో తెలియని మేము కొండాపూర్ ఏరియా హాస్పిటల్‌కి వెళ్తే అక్కడి నుంచి ఉస్మానియా హాస్పిటల్‌కి రిఫర్ చేశారు, హాస్పిటల్‌లో డాక్టర్స్ త్వరగా స్పందించి, చేయించారు, పేగులో రంధ్రం ఉందని ఆపరేషన్ చేయాలని చాలా త్వరతగిన చేశారు. ప్రైవేట్ హాస్పిటల్ లాగే చూశారు. డాక్టర్స్ దయ వల్ల బ్రతికాడు. ఇంత మంచి వైద్యం అందించిన తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు.

ఎక్కడ కూడా పక్క రాష్ట్రం నుంచి వచ్చామని ట్రీట్‌మెంట్ ఆలస్యం చేయలేదు, వెంట వెంటనే టెస్టులు చేయించారు. రిజిస్ట్రేషన్ చేశారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌ను జన్మలో మరిచిపోలేం. ఎంత చెప్పిన తక్కువే అక్కడ డాక్టర్స్ గురించి. 108కి కాల్ చేయగానే నిమిషాలలో అంబులెన్స్ వచ్చింది. వెంటనే హాస్పిటల్‌కి తీసుకువెళ్ళకపోయి ఉంటే ఈరోజు పరిస్థితి వేరే లాగ ఉండేదేమో. డాక్టర్స్‌కి, అంబులెన్స్ డ్రైవర్, అక్కడ స్టాఫ్‌కి ఎలా కృతజ్ఞత చెప్పుకోవాలో కూడా తెలియడం లేదు.' అని ట్వీట్ చేశాడు.

ఈ ట్వీట్‌పై నెటిజన్లు తమ అభిప్రాయాన్ని కామెంట్లలో వెల్లడిస్తున్నారు. నిజంగా ఉస్మానియా హాస్పిటల్ డాక్టర్ల వైద్య సేవలు గొప్పవని అంటున్నారు. డాక్టర్లు స్పందించిన తీరుకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.

# వానహదారులకు గుడ్‌న్యూస్..

**ఆ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీకి చెక్, త్వరలోనే..**

హైదరాబాద్ నగర వాహనదారులకు తీపి కబురు. త్వరలోనే రహ్మత్ నగర్ కూడలి ప్రాంతంలో ట్రాఫిక్ చిక్కులు తీరిపోనున్నాయి. ఈ మేరకు అధికారులు జంక్షన్ అభివృద్ధికి చర్యలు చేపట్టారు. రహదారి విస్తరణ కోసం తీసుకోవాల్సిన ఆస్తుల గుర్తింపు ప్రక్రియ పూర్తయింది. త్వరలోనే బాధితులకు పరిహారం ఇచ్చి పనులు ప్రారంభించాలని సర్కార్ భావిస్తోంది.

హైదరాబాద్ నగరవాసులను వేధిస్తున్న ప్రధాన సమస్య ట్రాఫిక్. కొన్ని ప్రాంతాల్లో అయితే సిగ్నళ్ల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం నగరంలో కొత్తగా ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, రహదారుల విస్తరణ, కొత్త రోడ్ల నిర్మాణ పనులు చేపట్టింది. ఇప్పటికే కొన్ని అందుబాటులోకి రాగా.. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో నగరవాసులకు సర్కార్ మరో శుభవార్త చెప్పింది. రహ్మత్‌నగర్ కూడలి ప్రాంతంలో ట్రాఫిక్ చిక్కులు తీరిపోనున్నాయి. కూడలి అభివృద్ధికి సర్కార్ సన్నాహాలు మ్మొదలు పెట్టింది.


ప్రస్తుతం రహ్మత్ నగర్ కూడలి ప్రాంతం అత్యంత రద్దీగా ఉంటుంది. కార్మికనగర్,



ఎస్పీఆర్‌హిల్స్ బస్తీ, మోతీనగర్, బోరబండ, హైటెక్ సిటీ,మాదాపూర్ వంటి ప్రాంతాలకు వెళ్లడానికి రహ్మత్ నగర్ కూడలి ఒక ముఖ్యమైన మార్గంగా ఉంది. దీని కారణంగా.. ఈ జంక్షన్‌లో నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. ఇక్కడ గ్రంథాలయం, హొటళ్లు, దుకాణాలు, ఒక మద్యం దుకాణం ఉండటం వల్ల బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది, తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో కొందరు ప్రాణాలు సైతం కోల్పోయారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీకి చెక్ పట్టేందుకు కూడలి అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది.

రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోయే వారికి పరిహారం అందించేందుకు అధికారులు ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా..పరిహారాన్ని చెక్కుల రూపంలో కాకుండా టీడీఆర్ (ట్రాన్స్ఫర్ ఆఫ్ డెవలప్‌మెంట్ రైట్స్) విధానంలో పొందేలా వారిని ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. టీడీఆర్ వల్ల కలిగే అధిక ప్రయోజనాలను బాధితులకు వివరిస్తున్నారు. జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఆస్తులు కోల్పోయిన వారికి నగదు పరిహారం రెండు రెట్లు ఉంటే, టీడీఆర్ రూపంలో నాలుగు రెట్లు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇది చాలా లాభదాయకమని అధికారులు, రహదారి విస్తరణ నిపుణులు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. అధికారుల చర్యతో చాలా కాలంగా నిలిచిపోయిన రహదారి విస్తరణ ప్రక్రియలో ఇప్పుడు కొంత కదలిక కనిపిస్తోంది. త్వరలోనే బాధితులకు పరిహారం ఇచ్చి పనులు ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ జంక్షన్ అభివృద్ధి జరిగితే ట్రాఫిక్ చిక్కులు తీరిపోనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించొచ్చు.

# హార్ట్‌బీట్ తేడా కొడుతుందా?



క్రమరహిత హృదయ స్పందన దీన్నే అరిథ్మియా అని కూడా పిలుస్తుంటారు. గుండె చాలా వేగంగా కొట్టుకోవడం, చాలా నెమ్మదిగా లేదా క్రమరహిత నమూనాలో కొట్టుకునే స్థితిని సూచిస్తుంది. హృదయ స్పందన రేటు, లయను నియంత్రించే గుండె విద్యుత్ వ్యవస్థలో భంగం ఏర్పడినప్పుడు ఇది సంభవిస్తుంది. హార్ట్‌బీట్‌లో అప్పుడప్పుడూ తేడాలు కనిపిస్తే సాధారణ విషయమే.. ఇది అంతగా ప్రమాదం ఉండదు. హృదయ స్పందనలో తరచుగా తేడాలు గుర్తిస్తే.. . గుండె సమస్యలు, అధిక రక్తపోటు, ఒత్తిడి, స్మోకింగ్, ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం, డ్రగ్స్ వినియోగం, జన్యుపరమైన రుగ్మతలు, హార్మోన్ల మార్పులు వంటి కొన్ని అంశాలు క్రమరహిత గుండె లయలకు కారణాలు.





హార్ట్‌బీట్‌లో తేడాకు గల కారణాలను గుర్తిస్తే.. ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యమవుతుంది. కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులు.. గుండె సక్రమంగా కొట్టుకునేలా తోడ్పడతాయి. మీ హార్ట్‌బీట్‌లో తేడాలు ఉంటే..



రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తక్కువ స్థాయి వ్యాయామాలు చేస్తే.. గుండె పనితీరు మెరుగుపడుతుంది. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏరోబిక్ వ్యాయామాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయని అంటున్నారు. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇది క్రమరహిత హృదయ స్పందనను తగ్గిస్తుంది. పోషకాహారం మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్, వేయించిన ఆహారం, జంక్ ఫుడ్ మీ గుండె ఆరోగ్యాన్ని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆహారాలు.. గుండె సమస్యల ముప్పును పెంచుతాయి.



ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి కారణంగా.. గుండె లయలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించుకుంటే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా , సంగీతం వినండి, నచ్చిన వ్యక్తులతో సమయం గడపండి.



ట్రిగ్గర్స్‌కు దూరంగా ఉండండి.. కెఫిన్, నికోటిన్, ఆల్కహాల్ వంటివి క్రమరహిత హృదయ స్పందనను ట్రిగ్గర్ చేస్తాయి. ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే.. గుండె లయలో తేడాలు తీవ్రమవుతాయి. మీ గుండె సక్రమంగా ఉండాలంటే.. ఈ అలవాట్లకు దూరంగా ఉండండి.

బరువును కంట్రోల్‌లో ఉంచుకోండి.. బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. గుండెపై ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, క్రమరహిత హృదయ స్పందనను నిరోధించవచ్చు. అధిక బరువు డయాబెటిస్, కొలెస్ట్రాల్, గుండె లయలో తేడాల ముప్పును పెంచుతుంది.

ప్రశాంతంగా నిద్ర పోండి.. నిద్ర లేమి గుండె లయ అసాధారణతలకు దోహదపడుతుంది. రోజూ రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్ర పోండి. ప్రశాంతమైన నిద్ర గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజంతా తగినంత మొత్తంలో నీరు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవచ్చు. రోజూ కనీసం 2-3 లీటర్ల నీరు తాగడానికి ట్రై చేయండి.

# జుట్టు పొడిబారిందా..



శీతాకాలం చాలామంది ఎదుర్కొనే సమస్య.. పొడిజుట్టు. చలికాలంలో ఉండే చలిగాలుల ప్రభావం మాత్రమే కాకుండా వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి వాటి వల్ల కూడా జుట్టు పొడిబారుతుంది. దాంతో జుట్టు నిర్జీవంగా మారడం, చివర్ల చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. సహజసిద్ధంగానే పొడితత్వం ఉండే జుట్టు ఉన్నవారు.. మరిన్ని సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. చలికాలంలో కొన్ని న్యాచురల్ ప్యాక్స్‌తో మీ జుట్టును మృదువుగా, పట్టులా ఉంచుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.



అరటిపండుతో.. మీ జుట్టు పొడిబారితే.. బాగా పండిన ఒక అరటిపండు తీసుకొని దానిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత షాంపూతో శుభ్రం చేసుకొని కండిషనర్ రాసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.



గుడ్డుతో.. గుడ్డులోని తెల్ల సొనకు రెండు చెంచాల చొప్పున శనగపిండి, బాదం పొడి, తగినంత గులాబీనీరు కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట ఆగి, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా, మృదువుగా ఉంటుంది.



గుమ్మడికాయతో.. గుమ్మడికాయ మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. గుమ్మడికాయలోని విటమిన్ ఎ, సిలతో పాటు బీటాకెరోటిన్, జింక్, పొటాషియం మీ జుట్టును హెల్తీగా ఉంచుతాయి. కొద్దిగా గుమ్మడికాయ పేస్ట్ తీసుకొని అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేసి మంచి కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా కురులు మృదువుగా, పట్టులా మారతాయి.



మెంతి ప్యాక్.. జుట్టు పొడిబారకుండా... రెండు చెంచాల మెంతిపిండికి నాలుగు చెంచాల కొబ్బరిపాలను కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని మాడుకి పట్టించి మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మృదువైన జుట్టు మీ సొంతం అవుతుంది.

గంజితో.. గంజిలో బి, ఇ, సి విటమిన్లు ఉంటాయి. ఇవి వెంట్రుకలకు పోషణనిచ్చి ఆరోగ్యంగా మారుస్తాయి. గంజికి కాస్త మజ్జిగ కలిపి తలకు పట్టించి అరగంట ఆరనివ్వండి. ఆపై తక్కువ గాఢత గల షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే కుదుళ్లు బలపడతాయి. ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు... జుట్టుకి పోషణ అందించి నిగారింపుతో కనిపించేలా చేస్తాయి.

# బరువు తగ్గడానికి ట్రై చేస్తున్నారా..? అయితే ఈ స్నాక్స్ ఆప్షన్స్ మీ కోసమే



మెడిటేరియన్ డైట్ పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు, గింజలు, నట్స్ వంటి మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవాలని చెబుతోంది. అదనంగా, చేపలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తులు, రెడ్‌వైన్ మితంగా తీసుకోవాలని అంటున్నారు. సంతృప్త కొవ్వులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలకు దూరంగా ఉండాలని చెబుతోంది. మెడిటేరియన్ డైట్ ఫాలో అయితే.. బరువు తగ్గడమే కాదు, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, గుండె సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాల ముప్పు కూడా తగ్గుతుందిని నిపుణులు చెబుతున్నారు. మీరు బరువు తగ్గడానికి మెడిటరేనియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఎలాంటి స్నాక్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.



ఆలివ్స్.. మీరు మెడిటేరియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఆలివ్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. ఆలివ్స్‌లో ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మిమ్మల్ని నిండుగా ఉంచుతాయి. ఆలివ్స్‌లో గుండె ఆరోగ్యానికి తోడ్పడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.



గ్రీక్ యోగర్ట్.. గ్రీక్ యోగర్ట్‌లో ప్రొటీన్, కాల్షియం అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ కడుపును నిండుగా ఉంచుతాయి, అతిగా తినకుండా నిరోధిస్తాయి. తద్వారా మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది. గ్రీక్ యోగర్ట్‌లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, లో ఫ్యాట్ గ్రీక్ యోగర్ట్ తీసుకోండి. దాని రుచి, పోషకాలను రెట్టింపు చేయడానికి పండ్లు, నట్స్ యాడ్ చేసుకోండి.



హమ్మస్.. బాదం, వాల్‌నట్‌లు, పిస్తాలు హెల్తీ స్నాక్స్‌కు బెస్ట్ ఆప్షన్స్. వీటిలో గుండె ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. నట్స్ మీరు బరువు తగ్గడానికీ తోడ్పడతాయి. అయితే, నట్స్‌లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మితంగా తీసుకోవడమే మేలు.



మెడిటరేనియన్ డైట్ యాపిల్స్, నారింజ, బెర్రీలు, ద్రాక్ష వంటి పండ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. మీరు స్నాక్స్‌గా తాజా పండ్లను తీసుకోండి. డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో 70% కోకో కంటెంట్ ఉంటుంది. ఇది బెస్ట్ స్నాక్ అని చెప్పొచ్చు. డార్క్ చాక్లెట్‌లో అధికంగా ఉండే.. యాంటాఆక్సిడెంట్లు గుండె, హృదయనాళ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# నగలని ఇలా క్లీన్ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి..

మనం నగల్ని ఎక్కువగా వాడితే త్వరగా మురికి పట్టి చూడ్డానికి పాతవాటిలా కనిపిస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. మరి అలా క్లీన్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా నగల్ని కొత్తవాటిలా మెరిసేలా చేస్తాయి. అందుకే బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్టులా చేయండి. ఆ పేస్టుని బ్రష్ సాయంతో నగలపై అప్లై చేయండి. తర్వాత బ్రష్‌తో రుద్దండి. దీనిని నీటితో క్లీన్ చేయండి. అంతే నగలు కొత్తవాటిలా మెరుస్తాయి. అదే విధంగా కొద్దిగా వేడినీటిలో నగలని నానబెట్టండి. కొద్దిసేపు అలానే ఉంచి తర్వాత మెత్తని బ్రష్‌తో సబ్బు వేసి రుద్దండి. దీని వల్ల నగలు కల్‌న్ అవుతాయి.





యాంటీ బ్యాక్టీరియల్ క్లీనర్స్.. మన ఇంట్లో కొన్నింటిని క్లీన్ చేసేందుకు క్లీనింగ్ లోషన్స్ ఉంటాయి. వీటిని కొద్దిగా నీటిలో వేసి నగల్ని నానబెట్టి తర్వాత చక్కగా క్లీన్ చేయండి. దీని వల్ల ఆభరణాలు మెరుస్తాయి..



చింతపండు రసం.. రంగు మారిన ఆభరణాలను తెల్లగా మెరిపించాలంటే చింతపండు హెల్ప్ చేస్తుంది. మీ ఆభరణాలని చింతపండు రసంలో నానబెట్టండి. తర్వాత ఓ చిన్న బ్రష్ తీసుకుని సబ్బుతో రుద్దాలి దీని వల్ల నగలు కొత్తవాటిలా మెరుస్తాయి.



నానబెట్టడం.. ముందుగా జ్యువెలరీని క్లీన్ చేయాలంటే సబ్బు నీటిలో నానబెట్టండి. ఇందుకోసం నీటిలో సబ్బుని కలిపి అందులో నానబెట్టండి. అయితే, రంగు పోతుందనేకునేవాటిని అందులో పెట్టొద్దు. బంగారు, వెండి నగల్ని మాత్రమే చేయాలి. తర్వాత చిన్న బ్రష్‌తో క్లీన్ చేయాలి. దీని వల్ల మంచి రంగుతో మెరుస్తాయి.






# మందార... షుగర్ కంట్రోల్ అవుతుందట..




మందారపువ్వులో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు కోసం మందార నూనెని వాడుతున్నారు. దీనిని వాడడం వల్ల జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ అంటున్నారు. మందారపువ్వు టీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి. ఈ మందారపువ్వుని వాడడం వల్ల షుగర్, ఆందళన, తలనొప్పి, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడం, హార్మోన్ల సమస్యలు, హైబీపి, స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారలోని ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి మైగ్రేన్, మొటిమలు, చిగుళ్ళ సమస్యల్ని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా తాగితే జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు నిపుణులు.మందారపువ్వు.. 1 మందారపువ్వు, 3 గ్రాముల బెరడు పొడి, 1 టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 1 గ్రాము శొంఠి పొడి, 1 గ్లాసు నీటిలో వేసి అరగ్లాసు అయ్యే వరకూ మరిగించి..దీనిని 12 వారాల పాటు తాగితే కచ్చితంగా బీపి లాంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.












## విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా

# రామరామ సాంగ్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రమ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో -టె-ండింగ్ అవుతోంది. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రామ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర -టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.






## కథను నమ్మితే...ఇక రంగంలోకి దిగిపోతా

నటుడు విజయ్ సేతుపతి స్పష్టీకరణ

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు.

పూరి జగన్నాథ్‌తో నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూసుకుంటాను. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. విజయ్ సేతుపతి: నేను ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో 'మహారాజ' నాకు ప్రత్యేకమైనది. అందులోని పాత్ర కష్టమైనది. పిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నటించేటప్పుడు వణికిపోయాను. 'సూపర్ డీలక్స్', 'ఉప్పెన'లోని పాత్రలు కూడా కష్టమైనవే. కానీ 'మహారాజ' నా హృదయాన్ని హత్తుకుంది. ఎందుకంటే నేను నిజజీవితంలోనూ ఒక కుమార్తెకు తండ్రినే కదా. నేను బలమైన సందేశం ఉన్న సినిమాలు ఎంచుకుంటాను. అదే నా బలం. పూర్తిగా వినోదాత్మక చిత్రాలలో నటించకూడదని కాదు.. వినోదంతో పాటు సందేశం కూడా ఉండాలి. పూరి సినిమాతో పాటు-

మరో రెండు తమిళ ప్రాజెక్ట్‌లు చేస్తున్నాను. మిస్కిన్ దర్శకత్వంలో 'ట్రైన్' చిత్రంలో నటిస్తున్నాను. ఇది యాక్షన్ చిత్రం. దీనితో పాటు

# కథ కోసం

## నానా తంటాలు పడతా



'కల్కి'లో ప్రతి సన్నివేశానికి బ్యాక్‌గ్రౌండ్‌లో ఎంతో వర్క్ చేశాం. తెరపై చూశాక అది ఫైటింగ్ సీన్ అంటారు. కానీ, దాని వెనక ఎంతో కష్టం ఉంటుందని దర్శకుడిగా తన అనుభవాలను పంచుకున్నారు నాగ్ అశ్విన్. తాజాగా కాలేజ్ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఆయన ఇండస్ట్రీలో తన అనుభవాలను పంచుకున్నారు. వారితో కొన్ని ఆసక్తికర విషయాలను చెప్పారు. చేసే పని ఏదైనా వందశాతం కష్టపడాలి. షార్ట్ ఫిల్మ్, సినిమా ఏదైనా ఇదే చివరిది అని భావించి తీయాలి. నేను బుక్స్ బాగా చదువుతాను. సినిమాల కంటే పుస్తకాలు మనపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. పరిశ్రమలో కొనసాగాలంటే పుస్తకాలు చదవడం కూడా ముఖ్యమే. మనం అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థం అయ్యేలా రాయగలగాలి. ఒక సామాన్య కథను కూడా ఆసక్తిగా రాయాలి. ఆ సినిమా వెనక నా ఒక్కడి కష్టం మాత్రమే లేదు. అది ఒక టీమ్ కష్టం. టీమ్‌లోని అందరి సలహాలు వింటాను. చిన్నప్పటి నుంచి మహాభారతం గురించి తెలుసు. దాని ఆధారంగా సినిమా తీయాలంటే కొంచెం భయపడ్డానని చెప్పారు. నేను కొన్ని ప్రాజెక్ట్‌లకు ఎడిటర్‌గా కూడా వర్క్ చేశాను. సినిమా బాగా రావడానికి ఎడిటింగ్ ప్రధానం. మొదట స్టోరీ రాసుకుంటాను. అందులోని పాత్రల ఆధారంగా నటీనటులను ఎంపిక చేసుకుంటాను. కల్కిలో పాత్రలు రాసిన తర్వాత మొదట అమితాబ్ బచ్చన్‌ను, తర్వాత ప్రభాస్‌ను సెలక్ట్ చేసుకున్నాను. ది నేను డైరెక్ట్ చేస్తే బాగుండేది అని ఏ సినిమాకు అనిపించలేదు. కానీ, 'ఖలేజా 'డియర్ కామ్రేడ్' సినిమాలను నేను ఎడిట్ చేసి ఉంటే బాగుండేది అనిపించింది. నాకు కామెడీ సినిమాలు అంటే ఇష్టం. ముఖ్యంగా జంధ్యాల సినిమాలు నచ్చుతాయి. నేను ఏదైనా రాసుకున్న తర్వాత రెండు నెలలకు అదే ఐడియా వేరే సినిమా -ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో దాన్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. 2008లో ఒక కథ రాసుకున్నాను. జ్ఞాపకాలు, కలలు ఈ రెండు అంశాలతో రాశాను. ఇదే కాన్సెప్ట్‌తో వచ్చిన హాలీవుడ్ సినిమా 'ఇన్‌సెప్షన్' ట్రైలర్ చూశాక వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఎంతో కష్టపడి కొత్తగా ఒక కథను రాస్తే గుర్తించే వారికంటే.. గతంలో వచ్చిన లవ్‌స్టోరీనే మరోసారి తెరకెక్కిస్తే దాని గురించి మాట్లాడేవారు ఎక్కువమంది ఉంటారు. అందుకే ఎప్పుడూ కొత్తగా

## ఎర్రబడిన రష్మిక కళ్లు.. ఎందుకంటే

నైట్ షూటింగ్స్ ను బాగా ఎంజాయ్ చేస్తున్న రష్మిక తాజాగా తన ఇన్‌స్టాగ్రమ్‌లో ఓ వీడియోను షేర్ చేసింది. ఆ వీడియోలో రష్మిక తన నైట్ షూట్స్ గురించి మాట్లాడింది.

కిర్రిక్ పార్టీ సినిమాతో హీరోయిన్ గా చిత్ర పరిశ్రమకు ఎంట్రీ ఇచ్చిన రష్మిక తక్కువ టైమ్ లోనే సౌత్ లో స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఆల్మోస్ట్ సౌత్ లోని అగ్ర హీరోలందరితో సినిమాలు చేసిన రష్మిక ప్రస్తుతం బాలీవుడ్ లో సత్తా చాటాలని చూస్తోంది. యానిమల్ సినిమాతో బాలీవుడ్ లో బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్న రష్మిక రీసెంట్ గా ఛావా సినిమాతో మరో సెన్సేషనల్ సక్సెస్ ను అందుకుంది. ఇటీవల బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ తో కలిసి సికందర్ చేసిన రష్మిక ఆ సినిమాతో డిజాస్టర్ ను అందుకుంది. సినీ ఇండస్ట్రీలో హిట్లూ ఫ్లాపులు కామన్ అనుకుని సికందర్ డిజాస్టర్ ను లైట్ తీసుకున్న రష్మిక ప్రస్తుతం థామా అనే సినిమాలో నటిస్తోంది. ఆ సినిమా కోసం రష్మిక నైట్ షూట్ చేసి బాగా అలసిపోతుంది. ఈ విషయాన్ని స్వయంగా రష్మికనే వెల్లడించింది. ఆయుష్మాన్ ఖురానాతో రష్మిక మందన్నా చేస్తున్న థామా సినిమా గత కొన్ని రోజులుగా నైట్ షూట్స్ జరుపుకుంటుంది. ఈ నైట్ షూట్స్ లో హీరోహీరోయిన్లపై సీన్స్ ను షూట్ చేస్తున్నట్టు సమాచారం.

నైట్ షూటింగ్స్ ను బాగా ఎంజాయ్ చేస్తున్న రష్మిక తాజాగా తన ఇన్‌స్టాగ్రమ్‌లో ఓ వీడియోను షేర్ చేసింది. ఆ వీడియోలో రష్మిక తన నైట్ షూట్స్ గురించి మాట్లాడింది. రాత్రంతా నిద్ర లేక కళ్లు బాగా ఎర్రగా అయిపోయాయి. షూటింగ్ వల్ల బాగా అలసిపోయా. ఉదయాన్నే అందరికీ పాజిటివ్ వైబ్ ను క్రియేట్ చేయడం కోసం ఈ వీడియోని ఊరికే చేశానని అందరికీ గుడ్ మార్నింగ్. మీరు కూడా నాలానే హ్యాపీగా డేను మొదలుపెట్టాలని కోరుకుంటున్నా, లవ్ యూ ఆల్, ఏం జరిగినా బెస్ట్ ఇవ్వడానికి ట్రై చేయమని చెప్పింది రష్మిక. ఇక సినిమాల విషయానికొస్తే రష్మిక పలు భాషల్లో నటిస్తూ హీరోయిన్ గా ఎంతో బిజీగా ఉంది. బాలీవుడ్ లో థామా సినిమా చేస్తున్న రష్మిక ఆ సినిమాను సమ్మర్ కు పూర్తి చేయనుంది. దీపావళికి థామా రిలీజయ్యే ఛాన్సుంది. ఈ మూవీలో రష్మిక ఓ డిఫరెంట్ పాత్రలో కనిపిస్తుందని సమాచారం. ఇక తెలుగులో రష్మిక కుబేర సినిమాతో పాటూ గర్ల్‌ఫ్రెండ్, రెయిన్‌బో



## అమిర్‌ను డైరెక్ట్ చేయనున్న

# వంశీపైడిపల్లి

కొంతకాలంగా వంశీ పైడిపల్లి బాలీవుడ్ ఎంటర్‌పై దృష్టి సారించాడు. అమిర్ ఖాన్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించే క్రమంలో ఆయనకు స్టోరీ లైన్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తమిళనాడులో విజయ్‌తో ఓ సినిమాచేసిన వంశీ పైడిపల్లి ఇప్పుడు హిందీలోకి అడుగు పెట్టాలని చూస్తున్నారు. దిల్ రాజు ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టు-గా చెబుతున్నారు. ఇటీవల ఆయన ప్రొడ్యూస్ చేసిన పాన్ ఇండియా లెవెల్‌లో మరో క్రేజీ ప్రాజెక్టు పట్టాలెక్కేలా కనిపిస్తోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమిర్ ఖాన్ , టాలీవుడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లితో సినిమా వర్కవుట్ అయ్యేలా ఉందన్న టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న న్యూస్ ప్రకారం.. వంశీ చెప్పిన సింగిల్-లైన్ ప్లాట్ ఆమిర్‌ని ఫిదా చేసిందట. దీంతో పూర్తి స్క్రిప్ట్ కోసం ఆమిర్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడని తెలుస్తోంది. వంశీ తన రైటర్స్ టీమ్‌తో స్క్రిప్ట్‌ని డెవలప్ చేస్తున్న స్టైల్ ఆమిర్‌కి బాగా నచ్చిందట. స్క్రిప్ట్ రెడీ అయిన వెంటనే మేకర్స్ ఆయనకు చెప్పబోతున్నట్టుగా తెలుస్తోంది.

## కొత్త చిత్రాలతో సందడి



ఉగాదితో తెలుగువారందరికీ కొత్త సంవత్సరం ప్రారంభమైనట్టు- కేరళ, తమిళనాడు ప్రాంత వాసులకు ఏప్రిల్ 14తో నూతన సంవత్సరం మొదలైంది. ఈ విషును తారలంతా ఘనంగా సెలబ్రేట్ చేసారు. ఈ సందర్భంగా కోలీవుడ్, మాలీవుడ్ హీరోలు తమ రాబోయే చిత్రాలకు సంబంధించి అప్ డేట్స్ షేర్ చేసుకున్నారు. అమరన్ తో సూపర్ హిట్ కొట్టిన శివ కార్తికేయన్ తాజాగా మురుగదాస్ డైరెక్షన్ లో చేస్తున్నసినిమా మదరాసి రిలీజ్ డేట్ కన్ఫర్మ్ చేసింది యూనిట్. సెప్టెంబర్ 5కే థియేటర్లలో బొమ్మ రాబోతుంది. మాలీవుడ్ స్టార్ యాక్టర్.. నివిన్ పౌలీ విషు సందర్భంగా ఓ సినిమాను స్టార్ట్ చేశాడు. బేబీ గర్ల్ అనే మూవీకి ఏప్రిల్ 14న కొబ్బరి కాయ కొట్టారు. ఫస్ట్ కుంచికో బొబన్ హీరోగా అనుకుంటే ఆయనకున్న కమిట్‌మెంట్స్ వల్ల డేట్ అడ్జస్ట్ చేయలేకపోవడంతో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నివిన్ చెంతకు చేరింది. 2023లో మలయాళంలో వచ్చిన గరుడన్ ఫేం అరుణ్ వర్మ ఈ చిత్రానికి దర్శకుడు. ఫహాద్ ఫజిల్, కళ్యాణీ ప్రియదర్శన్ జంటగా నటిస్తోన్న మూవీ ఒదుం కుతిరా చదూం కుతిరా ఫస్ట్ లుక్ పోస్టర్ విషు సందర్భంగా రిలీజ్ చేశారు. రొమాంటిక్ కామెడీ జోనర్‌లో క్రేజీ వెడ్డింగ్ స్టోరీగా తెరకెక్కిస్తున్నాడు డైరెక్టర్ అల్తాఫ్ సలీమ్. అలాగే తెలుగులో ఈగ తరహాలో మలయాళంలో ÷-లపైతో సరికొత్త ప్రయోగం చేస్తున్నారు. లవ్లీ అనే -టైటిల్‌తో తెరకెక్కుతోన్న మూవీ నయా అప్డేట్ వచ్చింది.

## గుడ్ బ్యాడ్ అగ్లీలో ఇళయారాజా

# పాటలు రీమిక్స్



టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు ప్రముఖ సంగీత దర్శకులు ఇళయరాజా నోటీసులు పంపారు. తెలుగులో అగ్రగామి సంస్థగా సినిమాలు రూపొందిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో తమిళ సినిమా పరిశ్రమలో అడుగుపెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ హీరోగా యంగ్ డైరెక్టర్ ఆదిక్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ పై ఏఇ÷ఖ సినిమాను నిర్మించారు. ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బెస్టర్ హిట్ టాక్ తెచ్చుకుని రికార్డ్ స్థాయి కలెక్షన్స్ రాబడుతోంది.

అయితే ఈ సినిమాలో కొన్ని సీన్స్ లో ఒకప్పటి తమిళ్ సినిమాలలోని ఇళయరాజా సంగీతం అందించిన సాంగ్స్ ను గుడ్ బ్యాడ్ అగ్లీలో వారిని రీమిక్స్ చేసి ఉపయోగించారు. ఆ సదరు సీన్స్ థియేటర్స్ లో ఫ్యాన్స్ ఆ సాంగ్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. అందుకు సంబందించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే తన పాటను అనధికారికంగా వాడుకోవటం పై ఇళయరాజా ఆగ్రహం వ్యక్తం చేసారు. సినిమాలో తన పాటలు వాడడం పై నోటీ-సులు ఇచ్చారు ఇళయరాజా. నష్టపరిహారం కింద తనకు ఐదు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు నోటీ-సులు పంపారు ఇళయరాజా.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,